అద్దంకి (10-01-23): PX19GOL3404710; అదోని (10-01-23): P4J4GOL3479906, 3330469; అక్కయ్యపాలెం జీఎల్ (10-01-23): PI90GOL3437672; అమలాపురం (10-01-23): P5T2GOL3481423, 3481547, 3455399, 3438308, 3481235, 3481123, 3481251, 3481381; అనకాపల్లి (10-01-23): P570GOL3326699, 3390211, 3413769, 3384221; చీరాల (10-01-23): P6R9GOL3456126, 3390251, 3446200, 3382985, 3456223, 3457102, 3463657, 3462192, 3463133; కడప (10-01-23): P583GOL3438613, 3392608; దాబాగార్డెన్స్ జీఎల్ (10-01-23): PI55GOL3445158; ద్వారకానగర్ జీఎల్ (10-01-23): PI52GOL3484262, 3468330, 3319597, 3360809, 3441001, 3449691, 3441144; ఏలూరు (10-01-23): P566GOL3334278, 3334237, 3334319, 3374496, 3355305; గిద్దలూరు (10-01-23): PU35GOL3346669, 3453232, 3445472, 3382891, 3346784, 3445364, 3346850; గుడివాడ (10-01-23): P563GOL3469518, 3447804, 3482213, 3399172, 3342033, 3446360, 3340252, 3342113, 3429439; గూడూర్ (10-01-23): P5N7GOL3446235, 3446013, 3456504; గుంటూర్ (11-01-23): P443GOL3390401, 3353039, 3390207, 3384333, 3490672, 3413524, 3335777, 3408155, 3405479, 3352938, 3354265, 3335789, 3335738, 3352805, 3354331, 3342243, 3335531, 3413622, 3437304, 3437345, 3335800; హెచ్‌బీ కాలనీ జీఎల్ (11-01-23): PI58GOL3429546, 3482346, 3332979; హిందూపూర్ (11-01-23): P4J6GOL3381588, 3332976, 3431654, 3367972; జగ్గయ్యపేట (11-01-23): P6I2GOL3399570; జంగారెడ్డిగూడెం (11-01-23): PU29GOL3339016, 3341612; కాకినాడ (11-01-23): P469GOL3321459; కంచర పాలెం జీఎల్ (11-01-23): PI54GOL3393337, 3482698, 3432585, 3438615, 3471246; కాశీబుగ్గ (11-01-23): P6X9GOL3449313, 3382716, 3418825; కావలి (11-01-23): P6L6GOL3361467, 3347385, 3367719, 3361552, 3368455, 3367785; కొత్తపేట గుంటూరు (11-01-23): P73FGOL3413827, 3389352, 3332945, 3389423; కూర్మన్నపాలెం జీఎల్ (11-01-23): PI57GOL3339640, 3487461, 3383543, 3383788, 3383679, 3366153, 3476158, 3421249, 3444455, 3366558, 3461830, 3432652, 3470709; కర్నూలు (11-01-23): P482GOL3453197, 3454881, 3454781, 3326669, 3372043; మచిలీపట్నం (11-01-23): P5L7GOL3384720, 3404065; మధురవాడ జీఎల్ (11-01-23): PI93GOL3354837, 3352419, 3319907, 3438610, 3468268, 3419931; మార్కాపూర్ (12-01-23): PW03GOL3439386, 3439503, 3439545; మర్రిపాలెం జీఎల్ (12-01-23): PI94GOL3331304, 3355434, 3454603; నంద్యాల (12-01-23): P4J5GOL3321138, 3428748, 3414818, 3396829, 3361215, 3412380, 3404918; నెల్లూరు (12-01-23): P468GOL3400642, 3494366, 3476086, 3438612, 3421492, 3413214, 3438033, 3455850, 3422514, 3458264, 3494602, 3439700, 3461030, 3422554, 3445749, 3374427, 3348507, 3413727, 3422476, 3373829, 3398567, 3420678, 3413155, 3413762, 3422583, 3430562, 3333035, 3361293, 3461410, 3457822, 3460786, 3432098, 3334362, 3348628, 3439893; నెల్లూరు జీఎల్ (12-01-23): P19IGOL3431989, 3489079, 3445769, 3432193, 3358038, 3325347, 3432307, 3428741, 3333421, 3333466; కొత్త గాజువాక జీఎల్ (12-01-23): PI53GOL3455845, 3463116, 3325694; పాత గాజువాక జీఎల్ (12-01-23): PB47GOL3366198, 3324961, 3389955, 3382155, 3439221, 3445262, 3322030, 3383269, 3384970, 3439423; ఒంగోలె (12-01-23): P564GOL3439154; పాలకొల్లు (12-01-23): P6Y1GOL3480582, 3456114; పెద్దవాల్తైర్ జీఎల్ (12-01-23): PI56GOL3445527, 3488796, 3367122, 3365213, 3390159, 3481422, 3340144, 3482730, 3421270, 3470512; పెందుర్తి జీఎల్ (12-01-23): PI92GOL3456129, 3335707, 3330703, 3359122, 3479635, 3321750, 3334710, 3491618, 3448991, 3429223, 3354570, 3420618, 3351571, 3397155, 3325273, 3431573, 3480671, 3385431, 3359901, 3432370, 3436685, 3333076, 3441024; పిడుగురాళ్ల (12-01-23): PT59GOL3464075; పిలేరు (12-01-23): P6U9GOL3339742, 3330329; రైల్వే కోడూరు (13-01-23): PW04GOL3342174, 3342430, 3420968, 3342504, 3331165, 3420173, 3420426, 3342322, 3338606, 3341939; రాజమండ్రి (13-01-23): P467GOL3339480, 3406437, 3383083; రాజం (13-01-23): PU36GOL3429356, 3429212, 3368693; రాజంపేట (13-01-23): PT66GOL3445279, 3347645, 3438088; రవీంద్ర నగర్ జీఎల్ (13-01-23): PI95GOL3335169, 3488019, 3414677, 3476273, 3444957, 3372570, 3386447, 3439337, 3481130, 3483799, 3482955; రాయచోటి (13-01-23): P6Y3GOL3338285, 3338700, 3332724, 3331299, 3333533, 3438969, 3358895, 3374100, 3373219, 3422054, 3373165, 3331251, 3338506, 3338553; శ్రీకాకుళం (13-01-23): P525GOL3354942; శ్రీకాళహస్తి (13-01-23): PX96GOL3354659, 3431322, 3489058; శృంగవరపు కోట (13-01-23): P25WGOL3383173; సూళ్లూరుపేట (13-01-23): PT47GOL3334527, 3326871, 3398511; తాడిపత్రి (13-01-23): P6F5GOL3445342, 3398064, 3398161, 3445757, 3329967, 3385688, 3411769; తణుకు (13-01-23): P6I4GOL3406824, 3331028, 3353043, 3405682, 3470353; తెనాలి (13-01-23): P5L0GOL3437484, 3405576, 3428558, 3405536, 3405690, 3405650; తిరుపతి (16-01-23): P442GOL3398212, 3382096, 3438690, 3453873, 3382040, 3453775; తుని (16-01-23): P6I3GOL3341447; విజయవాడ (16-01-23): P409GOL3428613, 3405027, 3326309, 3399045, 3366154; విజయవాడ అడిషనల్ (16-01-23): PA76GOL3420645, 3431357, 3321466, 3431601, 3445709; వైజాగ్ (16-01-23): P408GOL3384371, 3384553, 3327065, 3397620, 3432091, 3419261, 3322297, 3445189, 3463168, 3412532, 3463240, 3397942, 3422070, 3338352, 3463065, 3463131, 3362013, 3441242, 3445103, 3412439, 3384633, 3384447, 3440310, 3391083, 3444868, 3362575, 3428719, 3455135, 3397380, 3475723, 3412928, 3441410, 3338098, 3340368, 3391625, 3334342, 3480692, 3455411, 3390885, 3382951, 3464429, 3412914, 3490312, 3397575; వైజాగ్ గోపాలపట్నం జీఎల్ (16-01-23): PB91GOL3431166, 3334173, 3398552, 3398492, 3468218; విజయనగరం (16-01-23): P470GOL3492184, 3368083, 3492425, 3322879, 3436749, 3493526, 3471433, 3404870, 3406389, 3483319, 3325314, 3456356, 3321889, 3456151, 3358526, 3416197

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

మనిషి ఎదగడానికి ఇరవైయేళ్లుగాని ఇంకాఎక్కువగాని పడుతుంది. అతనిని నాశనం చేయడానికి 20 సెంకడ్ల యుద్ధం చాలు.

-కింగ్ బడోయిన్

# వణుకుతున్న అగ్రరాజ్యం!

తలపాకుతో నువ్వట్లంటే తలుపు చెక్కతో నేనిట్లంటా అన్నట్టుగా ఉంది ప్రకృతి వ్యవహరిస్తున్న తీరు. పర్యావరణానికి మానవుడు ఎంతగా కీడు చేస్తున్నాడో అంతకు వందరెట్లకుపైగా మానవజాతిపై ప్రకృతి విరుచుకుపడుతున్నది. నానాబీభత్సం చేస్తూ వందల, వేలాది ప్రాణాలతోసహా కోట్లాది రూపాయల ఆస్తులకు నష్టాన్ని కలిగిస్తున్నది. అభివృద్ధి పేరుతో మానవుడు వాతావరణానికి చేస్తున్న కీడు తిరిగి మానవజాతి జీవనానికే విఘాతం కలిగిస్తున్నది. పరిస్థితి ఇంత ప్రమాదకరంగా మారుతున్నా పర్యావరణం పేరుతో శాస్త్రజ్ఞులు ఎన్నివిజ్ఞప్తులు చేస్తున్నా పట్టించుకునేవారే కరవైపోయారు. పర్యావరణ పరిరక్షణకు ఏదో నామమాత్రపు సమావేశాలు, సభలు పెట్టి తీర్మానాలు చేసి చేతులు దులుపుకుంటున్న ఫలితంగా విపత్తుల మీద విపత్తులు మానవజాతిపై దాడిచేస్తున్నాయి. అగ్రరాజ్యంగా విర్రవీగే అమెరికా ప్రస్తుతం బాంబ్‌సైక్లోన్ చేస్తున్న బీభత్సంతో చిగురుటాకులా వణికిపోతున్నది. ప్రధానంగా ఉత్తర అమెరికాలో వేగంగా వీచే చలిగాలులు, భారీగా మంచు కురియడంతో రహదారులు, భవనాలు, కాలనీలకు కాలనీలే మంచులో కూరుకుపోయాయి. జనం ఎటూ కదలలేని పరిస్థితుల్లో నిస్సహాయంగా ఉండిపోతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వాహనాల్లో రహదారులపైకి వెళ్లినవారు మంచులో కూరుకుపోయి మరణిస్తున్నారు. మంగళవారం వరకు అరవైఆరు మంది మరణించినట్లు అధికారవర్గాలే వెల్లడించాయి. కెనడాలోనూ తుఫాన్ పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. రహదారులపై వాహనాలు కూడా కన్పించనంతగా మంచుకురుస్తుంది. ఈ మంచుకుప్పల కింద మరెంత మంది సమాధి అయ్యారో తెలియని అయోమయపరిస్థితి. అమెరికాలోని అధిక ప్రాంతాల్లో మైనస్ డిగ్రీలు నమోదవుతున్నాయి. మైనస్ నలభై డిగ్రీల కన్నా తక్కువ ఉష్ణోగ్రత నమోదు కావడంతో ఐదు నిమిషాలు కూడా బయట ఉండలేని పరిస్థితి. కొన్ని మియామిలో, నష్లవ్ తదితర ప్రాంతాల్లో మైనస్ యాభైరెండు డిగ్రీలకు ఉష్ణోగ్రత పడిపోయింది. మరొకపక్క గంటకు డెబ్బైఒక్కమైళ్ల వేగంతో చలిగాలులు వీయడంతో వాతావరణం బీభత్సంగా తయారైంది. న్యూయార్క్‌లోని స్పైడర్‌లో యాభైఆరు అంగుళాలు, వాటర్‌టౌన్‌లో ముప్పైనాలుగు అంగుళాలు మంచుకురిసినట్లు నమోదు అయింది. పశ్చిమ న్యూయార్క్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఎనిమిది అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అమెరికాలోని పది రాష్ట్రాలకు తుఫాన్ హెచ్చరికలు జారీ చేశారు. దాదాపు ఇరవై కోట్ల మందిపై సైక్లోన్ ప్రభావం ఉందని అధికారవర్గాలే చెబుతున్నాయి. అధికశాతం విమాన సర్వీసులు రద్దు చేశారు. ఏయిర్ పోర్టులు మూసి వేశారు. కొన్ని ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లు పద్దెనిమిది అడుగులు మంచుతో కూరుకుపోవడంతో కరెంట్ సరఫరా నిలిపివేశారు. విద్యుత్ సరఫరా లేక లక్షలాది మంది చీకట్లో మగ్గుతున్నారు. బాంబ్‌సైక్లోన్ అమెరికాపై విరుచు కుపడడం ఇది మొదటిసారి కాదు చివరిది కూడా కాకపో వచ్చు. ఎప్పటి నుంచో ఈ మంచు తుఫాన్‌లు దాడికి అమెరికా గురవుతున్నా 1980లో అంచనాలకు మించి విపరీతంగా మంచు కురవడం, గాలులు వీయడంతో బాంబ్‌సైక్లోన్ పేరు పెట్టారు. 1988, 1993, 1996, 2016 ఇలా ఎన్నోసార్లు ఈ బాంబ్‌సైక్లోన్ విరుచుకు పడుతూనే ఉంది. ఇవేకాదు ఎన్నో తుఫాన్‌లు హరికేన్లు సృష్టించిన బీభత్సం అంతా ఇంతాకాదు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మరిన్ని బాంబ్‌సైక్లోన్లు విరుచుకుపడే అవకాశం ఉందని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. వాతావరణంలో వస్తున్నమార్పుల కారణంగా మొత్తం ప్రపంచమే రాబోయే రోజుల్లో విపత్కర పరిస్థితులు ఎదుర్కోబోతుందని వారు అంచనా వేస్తున్నారు. ఈ యేడాది కూడా గత వేసవిలో భారత్‌లో కూడా తీవ్రమైన ఎండలతో అతలాకుతలమైన విషయం గుర్తు చేస్తున్నారు. రాబోయే వేసవి మరింత తీవ్రంగా ఉండవచ్చునని హెచ్చరిస్తున్నారు. వీటన్నింటికి కారణం మానవుడు పర్యావరణం పట్ల వ్యవహరిస్తున్న తీరేననే విషయం కాదనలేని వాస్తవం. పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రపంచ నేతలు అంతర్జాతీయ సదస్సుల్లో చర్చోపచర్చలు చేయడం, ప్రకటనలతో కాలం గడుపుతున్నారే తప్ప ఆచరణకు వచ్చేసరికి ఎవరి దారి వారిదే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. దీనివల్ల అటు వాతావరణంలోనూ, భూమి అంతర్భాగంలోనూ ఎన్నోమార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రధానంగా భూతాపం పెరగుదల కారణంగా యేడాదియేడాదికి వాతావరణంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. దానిఫలితంగా రుతువులు గతులు తప్పుతున్నాయి. ఎప్పుడు వర్షాలు వస్తాయో? ఎక్కడ భారీ వర్షాలు కురుస్తాయో? ఎక్కడ కుంభవృష్టో చెప్పలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. సాధారణ వర్షపాతం ఇరవై నుండి ముప్పై మిల్లీమీటర్లు ఉంటే ఇప్పుడు గరిష్టంగా కొన్ని ప్రాంతాల్లో నాలుగైదు గంటల్లో పదిహేను నుంచి ముప్పై సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదు అయ్యేలా వాతావరణం వికటించింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా పట్టణాలు, ఎన్నో నగరాలు వరదముంపునకు గురవుతున్నాయి. పర్యావరణ పరిరక్షణకు మాటలతో కాకుండా త్రికరణ శుద్ధిగా పటిష్టమైన కార్యాచరణతో అడుగులు వేయాల్సిన తరుణమిది. ఈ బాధ్యతను పాలకులపైనే వదలకుండా స్వచ్ఛంద సంస్థలు, ప్రపంచాధినేతలు అందరూ కలిసి కట్టుగా నడుం కట్టకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుంది.

ప్రపంచంలోని అన్ని మతాల వారూ తమ ఉమ్మడి లక్ష్యమైన శాంతికోసం ఏకమైతే, మనం కోల్పోయేది పక్షపాత వైఖరే తప్ప మరేదీకాదు.



ఎల్.ఎం.సింఘ్వి

కవులూ, రచయితలూ బతికినంత కాలం చచ్చినట్లు పడుండి, చనిపోయిన తర్వాత బతకడం ప్రారంభిస్తారు.



ముని మాణిక్యం

# ప్రజావాక్కు



## విద్యార్థులకు నాసిరకం బియ్యం సరఫరా

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నెలకుసరిపడా బియ్యాన్ని ప్రభుత్వం పౌర సరఫరాశాఖ ద్వారా సరఫరా చేస్తుంది. జయశంకర్ జిల్లాలో మాత్రండిసెంబర్‌నెలలో ప్రభుత్వపాఠశాలలకు వచ్చిన బియ్యం నాసిరకంగా ఉండి ఎరుపురంగులో ముక్కవాసన వస్తున్నాయి. కొన్ని బియ్యం బస్తాలలో తెల్లపురుగులు కూడా ఉన్నట్లు తెలుస్తుంది. పేద, బడుగు, బలహీన విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్నిఅందించాలని లక్ష్యంతో మధ్యాహ్నభోజనాన్ని ప్రవేశ పెట్టారు. పౌరసరఫరాశాఖ ద్వారా సరఫరా అవుతున్న బియ్యం నాసిరకంగాఉండడంతో విద్యార్థులు అన్నాన్నితినకుండాకడుపు మార్చుకుంటున్నారు. ఇకనైనా పౌరసరఫరాలశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన, రుచికరమైన తెలుపు రంగులో ఉండే బియ్యాన్ని సరఫరా చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## కేంద్ర పథకాలకు గ్రహణం!

రాష్ట్రప్రభుత్వం తన వాటాగా సమకూర్చవలసిన నిధులు విడుదల చేయకపోవడంతో పలు కేంద్ర అభివృద్ధి పథకాలు రాష్ట్రంలో అమలు కాని దుస్థితి నెలకొంది. తాజాగా కేంద్రం 70 శాతం నిధులు సమకూర్చే సాగునీటి పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 30 శాతం నిధులు ఇవ్వకపోవడంతో కేంద్రం ఆప్రతిపాదిత సాగునీటి ప్రాజెక్టులకు నిధులు ఇవ్వడం లేదన్న వార్త చాలా బాధ కలిగిస్తున్నది. రాష్ట్ర జనాభాలో 70 శాతం మంది ప్రత్యక్షంగానో పరోక్షంగానో వ్యవసాయరంగం మీద ఆధారపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వఆర్థిక పరిస్థితికి వ్యవసాయ రంగమే కీలకం. అలాంటి కీలక రంగంపై నిధులు వెచ్చించకుండాఉదాసీనంగా ఉండటంపాలకుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతున్నది. రానున్న కాలంలో ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్ర భవిష్యత్తు మరింత అంధకారమే.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## కార్యాలయాల ఏర్పాటు ఎప్పుడు?

రాష్ట్రంలోని కోస్తా ప్రాంతం ప్రజల సౌలభ్యం కొరకు విజయవాడ, విశాఖపట్నంలో లోకాయుక్తజోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని లోకాయుక్త రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిసంవత్సర కాలం గడచిపోయింది. అయినా ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి స్పందన లేదు. మూడు రాజధానులు, పాలనవికేంద్రీకరణతోనే అభివృద్ధిసాధ్యం అంటున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలను వెంటనే విజయవాడ, విశాఖలో ఏర్పాటు చేయాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## పరిశ్రమల్లో భద్రతా లోపాలు

పరిశ్రమలలో భద్రతా లోపాలు కార్మికుల పాలిట శాపంగా మారుతున్నాయి. భద్రతాప్రమాణాలను గాలికొదిలేసి పరిశ్రమల నునడుపుతున్న యాజమాన్యంపై ప్రభుత్వాలుఎలాంటి నిఘా, నియంత్రన వ్యవస్థ నెలకొల్పకపోగా, వారిపై ఎలాంటి క్రమ శిక్షణాచర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరం. యాజమాన్యాల నిర్లక్ష్యంతో చోటు చేసుకుంటున్న అగ్నిప్రమాదాలు, పేళ్లల్లో ఉద్యోగులతోపాటు పరిసర ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడల్లా తత్సంబంధిత అధికారులు హంగామా చేయడం, హడావిడిగా కమిటీలు వేయడం, మొక్కుబడి ఎంక్వయిరీలు చేయడం, తర్వాత ఆ నివేదికలను బుట్టదాఖలుచేయడం నిత్యకృత్యమైపోయింది. ఇప్పటికైనా కర్మాగారాల, అగ్నిమాపకఅధికారులు స్పందించిపరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలి. పరిశ్రమల భద్రతా చట్టం మరింత పకడ్బందీగా అమలు చేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## వైద్యం అందుబాటులో ఉండాలి

ప్రసవం కోసం నరకయాతన అనుభవించి తల్లీబిడ్డ మృతి చెందిన ఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో చోటు చేసుకోవడం బాధాకరం. డాక్టర్లు, వైద్యసదుపాయాలు లేక 180 కిలోమీటర్లు అంబులెన్స్‌లోనేప్రయాణించి మృత్యువాతపడటం విషాదకరం. స్థానిక ఆస్పత్రుల్లో మెరుగైన సదుపాయాలు లేక మూడు దవాఖానాలకు తిప్పినఘటన ప్రభుత్వఆస్పత్రుల నిర్వహణపై సర్వత్ర విమర్శలకు దారితీస్తుంది. దాదాపు మూడు నుంచి నాలుగు గంటలు ప్రయాణించి నరకయాతనతో ప్రసవించి బిడ్డకు జన్మనిచ్చి ఆమె ఆ తర్వాత పసిగుడ్డు మరణించడం వారి కుటుంబంలోతీవ్రశోకం మిగిల్చింది. ఇలాంటిసంఘటనలు మారుమూల ప్రాంతాల్లో ఎక్కడా జరగకుండా ప్రభుత్వం24గంటల వైద్యం, డాక్టర్లు, నర్సులను తప్పకుండా అందుబాటులో ఉంచాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

## వసతులు కల్పించాలి

పలు రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల కోసం వసతులు ఉన్నా అవి అందుబాటులోకి రాకనిరుపయోగంగా ఉంటున్నాయి. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి అన్ని వసతులతో నిర్మించినప్రయాణికులు వేచిఉండే గది, మరుగుదొడ్లు 24 గంటలు తాళాల వేసి ఉండడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. రైలు ఆలస్యమైతే గంటల కొద్దీఎదురుచూసేందుకు వృద్ధులు, మహిళలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు.

-ఎం.రాఘవేంద్ర, కర్నూలు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# న్యాయ విచారణే సరైన పరిష్కారం..

**అత్యంత దురదృష్టకర సంఘటనను సిట్టింగ్ లేదా రిటైర్డ్ న్యాయమూర్తి చేత దర్యాప్తు చేయించడం సరైందనే నిర్ణయానికి రెండుప్రభుత్వాలు రాకపోవడానికి కారణమే మిటో ప్రజలకు చెప్పాల్సిన అవసరంఉంది. లేనిపక్షంలో రెండు ప్రభుత్వాలు అధికార దుర్వినియోగంతో ఈ ఎమ్మెల్యేల ఎరకేసులో ఎదుటివారిని దోషులుగా మార్చి తామునిర్దోషులంటూ ప్రజలకు చెప్పుకోవడానికిచేసేఎత్తుగడగా భావించకతప్పదు. ఈ అతిసంవేదనా శీలవాతావరణంలో దేశ సర్వోన్నత న్యాయస్థానమే సుమోటోగా ఈ కేసుపై న్యాయవిచారణ జరిపి దోషులనుకఠినంగా శిక్షించాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు కోరుతున్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థ నాలుగో మూలస్తంభమైన మీడియా తగిన చొరవతో ఈ ప్రజాభిష్టాన్ని ఈదేశ సర్వోన్నత న్యాయస్థానానికి చేరవేసి ఎమ్మెల్యేల ఎరకేసు పరిష్కారానికి కృషి చేయాలి.**



నీలం సంపత్

యూనిటరీ, ఫెడరల్ లక్షణాలు కలిగిన భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ బద్ధమైన తమ అధికార పరిధులకు లోబడి భారత యూనియన్‌లో ఏ రాష్ట్రంలో జరిగిన నేరాలపైనైనా రాష్ట్ర లేదా కేంద్ర నేర విచారణ సంస్థల చేత విచారణ జరిపే వెసులుబాటు ఉంటుంది. ఈనేపథ్యంలో మనదేశంలో గత 75సంవత్సరాల కాలంలో వివిధ రాష్ట్రాల్లో జరిగిన అనేక ఆర్థికనేరాలు, కుంభకోణాలపై ఆయా రాష్ట్రాల పోలీసుశాఖలు సమగ్ర విచారణ జరిపి నేరస్తులకు శిక్ష పడేలా దర్యాప్తు చేసిన సంఘటనలు కోకొల్లలు. అదే విధంగా కొన్ని ప్రత్యేకమైన కేసులను కేంద్రప్రభుత్వ ఆధ్వర్యాన పనిచేస్తున్న సి.బి.ఐకి అప్పగించినప్పుడు నిష్పాక్షిక విచారణతో నేరాల మూలాలలోకి వెళ్లి నేర విచారణను పూర్తి చేయడం ద్వారా ప్రభుత్వాధినేతలను సైతం నేరస్తులుగా రుజువు చేసి వారికి శిక్షపడేలా చేసిన సంఘటనలూ ఉన్నాయని చరిత్ర చెబుతోంది. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో జాతీయపార్టీ నేతృత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు జరిగినంతకాలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలకాస్కారమే లేకుండేదేననే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. ఎప్పుడైతే జాతీయ రాజకీయపార్టీలకు ప్రత్యామ్నాయంగా వివిధ రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల ప్రభుత్వాల ఏర్పాటు మొదలై కేంద్రంలోనూ సంకీర్ణాల యుగం ప్రారంభమైందో అప్పటి నుండి కేంద్రం ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకంగా రాష్ట్రాల అధికారాలను హరిస్తుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నదీ జలాల పంపిణీ వివాదాలు, సరిహద్దుల వివాదాలు, రాష్ట్రాల జిఎస్టీ వాటాను రాష్ట్రాలకు కేటాయించడం లేదనే వాదనలతోపాటు ఇంకా జాతీయస్థాయి ప్రాజెక్టులతోపాటు వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను కేటాయించడం లేదనే ఆరోపణలూ షరామామూలుగా వినపడుతున్నాయి. 2014 కన్నా ముందు ఇలాంటి పరిస్థితులు ఉన్నప్పటికీ, ఆ తర్వాత కేంద్రంలో ఏర్పాటైన ప్రభుత్వం తమ పార్టీ అధికారంలో లేని రాష్ట్రాల అభివృద్ధికి ఏమాత్రం సహకరించకుండా పూర్తిస్థాయి వివక్షతో కక్షపూరితంగా వ్యవహరిస్తుందనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వైనం బహిరంగ రహస్యమే. మరోవైపు రాష్ట్రాలు కూడా కేంద్ర నిధులను దారిమళ్లిస్తూ క్రిమినల్ చర్యలకు పూనుకుంటున్నాయనే అభియోగాలలోనూ తోసిరాజనలేం. యూనిటరీ, ఫెడరల్ స్ఫూర్తే ఆరో ప్రాణంగా కొనసాగాల్సిన పాలనకు దిక్సూచిగా రాజ్యాంగమే స్వయంగా కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలను తయారు చేయడం గమనార్హం. వాటిని త్రికరణ శుద్ధిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాటించాల్సిందేనని ఆదేశించినా రాజ్యాంగ మౌలిక సూత్రాలకు తిలోదకాలిస్తూ తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఆరోపణలూ, ప్రత్యారోపణలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలం వెల్లబుచ్చుతూ ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయని బుద్ధిజీవులనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయ క్రీడలో నష్టపోతున్నది మాత్రం ఖచ్చితంగా ప్రజలేనని చెప్పకతప్పదు. రాజ్యాంగవ్యవస్థల్లో భాగంగా పూర్తి స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన సంస్థగా నేర పరిశోధన, నేర విచారణ బాధ్యతను నిర్వర్తించాల్సిన సి.బి.ఐతోపాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఐ.టి విభాగాలు కేంద్రప్రభుత్వ కనుసన్నల్లో వ్యవహరిస్తాయనే విమర్శలను ఆది నుండీ ఎదుర్కొంటున్నప్పటికీ 2014 తర్వాత సదరు దర్యాప్తు ఏజెన్సీలు కేంద్రప్రభుత్వ కనుసన్నల్లో వారి ఆదేశాలతో వారి




రాజకీయ శత్రువులపై వేల సంఖ్యలో కేసులను నమోదు చేసి వేధిస్తున్నాయనే ఆరోపణలూ వెల్లువెత్తుతున్నాయి. 95 శాతం ఈడి కేసులు దేశంలోని ప్రతిపక్ష పార్టీల నేతలపైనే నమోదు కావడం దిగ్భ్రాంతి గొలుపుతోంది. అయితే వేల సంఖ్యలో కేసులు నమోదు చేసినా పదుల సంఖ్యలో కూడా నేర నిర్ధారణ జరిపి శిక్షలు వేయించలేకపోవడాన్ని బట్టి సదరు నేరారోపణలన్నీ కుట్రపూరితాలేననే ప్రతిపక్ష పార్టీల భావనకు బలం చేకూరుతుంది. దీనికి బలాన్ని చేకూర్చే విధంగా పై చట్టాల ఉల్లంఘనకు సంబంధించి ఎన్ని కేసులున్నా అధికారపార్టీలో చేరిన మరుక్షణమే అన్ని కేసులపై విచారణ ఆటోమేటిక్‌గా సద్దుమణగడం విస్మయాన్ని కలిగిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో దుబ్బాక, హుజురాబాద్, శాసన సభ ఉప ఎన్నికల తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్యసంబంధాలు ఉప్పునిప్పుగా మారడం గమనార్హం. ఈ నేపథ్యంలో మునుగోడు ఉప ఎన్నికకు ముందు మొయినాబాద్ ఫాంహౌస్‌లో నలుగురు తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుల కొనుగోలుకు ఎర వేసి తెలంగాణ ప్రభుత్వాన్ని కూలదోయడానికి కుట్ర చేసినారనే అభియోగంపై ముగ్గురువ్యక్తుల అరెస్టు బహిరంగ రహస్యమే. ఈ పరిణామాన్ని ఎంతో సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అత్యంత సమర్థులైన పోలీసు అధికారులచే సిట్‌ని ఏర్పాటు చేసి దర్యాప్తుని ప్రారంభించింది. ఈ సిట్ దర్యాప్తులో సాక్షాత్తూ రాష్ట్ర ప్రభుత్వాధినేత జోక్యం చేసుకుంటూ విచారణ తాలూకు ఆడియోలు, వీడియోలను దేశవ్యాప్తంగా లీకులు చేయడం దర్యాప్తు తాలూకు ప్రాథమిక నియమాల ఉల్లంఘనగా భావించి తమకు న్యాయం జరగాలంటే ఎమ్మెల్యేల ఎర కేసుని సి.బి.ఐ చేత విచారణకు ఆదేశించాలని ముద్దాయిలు చేసిన విజ్ఞప్తితోపాటు, సదరు కేసులో ఏ సంబంధం లేకున్నా తమ పార్టీపెద్దలను అందులో ఇరికించి తమపై తమ పార్టీపై బురద జల్లుతున్నారనే సాకుతో బిజెపి నాయకులు సైతం సిట్‌ని రద్దు చేసి సిబిఐ చేత విచారణ జరిపించాలని హైకోర్టుని ఆశ్రయించగా వారి అభ్యర్థనను అంగీకరిస్తూ సిట్‌ని రద్దు చేసి కేసుని సి.బి.ఐకి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ తీర్పుని రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టుగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించడంగమనార్హం. కేంద్ర ప్రభుత్వ జేబుసంస్థ అయిన సి.బి.ఐచే దర్యాప్తు ఉత్తర్వులపై కేంద్ర మంత్రి చంకలుగుద్దుకోవడంపై మంత్రి కెటిఆర్ ట్విట్టర్ వేదికగా చేసిన వ్యాఖ్యలను బట్టి ఈ తీర్పుని హైకోర్టు డివిజన్ బెంచ్ ద్వారా గాని లేదా సుప్రీంకోర్టులో గాని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో సిట్ సవాల్ చేసే అవకాశం లేకపోలేదు. ఈ నేపథ్యంలో ప్రపంచంలో రెండో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా వెలుగొందుతున్న మనదేశ నేరవిచారణ సంస్థల ప్రతిష్టపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో కొలువుతీరిన రాజకీయ పార్టీల నేతలే బురద జల్లుతున్న వైనంతో సదరు నేర విచారణ ఏజెన్సీలతోపాటు ప్రజాస్వామ్య వ్యవస్థ పట్లనే ప్రజలకు విశ్వాసం సన్నగిల్లే ప్రమాదముందని చెప్పకతప్పదు. సాక్షాత్తూ శాసనసభ్యులనే 100 కోట్ల రూపాయల ధరతో అంగట్లో సరుకులలాగా ఓ ముగ్గురు సభ్యుల ముఠా కొనుగోలు చేయడానికి ప్రయత్నించిందనే రాజకీయ అవినీతి ఆరోపణకు సంబంధించిన ఓ అత్యంత హేయమైన, దురదృష్టకరమైన ఈ సంఘటన సిట్ ద్వారా వద్దని ఒకరు, సిబిఐ ద్వారా వద్దని మరొకరు న్యాయపోరాటం చేస్తున్న వైనాన్ని గమనిస్తున్న ప్రజల్లో ఈ రెండు నేర విచారణ సంస్థలు అధికార పార్టీల అడుగులకు మడుగులొత్తుతూ అంతిమ తీర్పుని వారికి అనుకూలంగా ఇచ్చేవే అనే అభిప్రాయాన్ని కలిగించినట్లేననే సత్యాన్ని జీర్ణించుకోకతప్పదు. ఈ నేపథ్యంలో సదరు అత్యంత దురదృష్టకర సంఘటనను సిట్టింగ్ లేదా రిటైర్డ్ న్యాయమూర్తి చేత దర్యాప్తు చేయించడం సరైందనే నిర్ణయానికి రెండుప్రభుత్వాలు రాకపోవడానికి కారణమే మిటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. లేని పక్షంలో రెండు ప్రభుత్వాలు అధికార దుర్వినియోగంతో ఈ ఎమ్మెల్యేల ఎరకేసులో ఎదుటివారిని దోషులుగా మార్చి తాము నిర్దోషులంటూ ప్రజలకు చెప్పుకోవడానికి చేసే ఎత్తుగడగా భావించక తప్పదు. ఈ అతి సంవేదనా శీలవాతావరణంలో దేశ సర్వోన్నత న్యాయస్థానమే సుమోటోగా ఈ కేసుపై న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు కోరుతున్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థ నాలుగో మూలస్తంభమైన మీడియా తగిన చొరవతో ఈ ప్రజాభిష్టాన్ని ఈదేశ సర్వోన్నత న్యాయస్థానానికి చేరవేసి ఎమ్మెల్యేల ఎరకేసు పరిష్కారానికి కృషి చేయాలి. ●

# ముడుపుల అవినీతికి చరమగీతం పాడేదెలా?

ఎస్. జైనుల్లా అబెద్దీన్ బాషా

రాష్ట్రంలోని ఖజానా కార్యాలయాల్లో అవినీతి జడలు విప్పింది. కమిషన్లు ఇచ్చుకోనిదే బిల్లులు పుచ్చుకోలేక పోతున్నామని పలువురు వాపోతున్న విషయం అందరికీ తెలిసిందే. వివిధ శాఖల ఖర్చులకు సంబంధించిన బిల్లులపై ఆంక్షలు అమలులో ఉండడం ముడుపులకు ఊతమిస్తున్నది. ఆర్థికశాఖ ఏ బిల్లుల చెల్లింపులపై ఎప్పుడు ఆంక్షలు విధిస్తుందో తెలియని పరిస్థితుల్లో సాధ్యమైనంత త్వరగా తమ బిల్లులను మంజూరు చేయించుకొని బయటపడాలని చేతులు తడిపేందుకు సిద్ధమవుతున్నారు. ఆంక్షల నుంచి మినహాయింపు పొందిన శాఖల సమాచారాన్ని అధికారులు దాచి పెడుతూ ఆయా బిల్లులకు సంబంధించిన ముడుపులు చెల్లిస్తే వెంటనే మంజూరు చేయిస్తున్నారు. దీంతో ముడుపుల కోసమే బిల్లులు తొక్కిపెడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రమంతటా ఇదే పరిస్థితి. ఉమ్మడి రాష్ట్రంలోని ఖజానా శాఖకు 23 జిల్లాస్థాయి కార్యాలయాలతోపాటు 297 ఉప ఖజానా కార్యాలయాలున్నప్పటి పరిస్థితినే ఉమ్మడి రాష్ట్రం నుండి విడిపోయిన తర్వాత కూడా నవ్యాంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పడి 26 జిల్లాల్లోని 211 సబ్ ట్రజరీలు అవినీతి అడ్డగా మారాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఉద్యోగులు, జీతభత్యాలు, పెన్షన్లు మొదలుకొని కార్యాలయాల ఖర్చులు, విద్యార్థుల ఉపకారవేతనాలు, మధ్యాహ్నభోజన ఖర్చుల బిల్లులన్నింటికీ ఇక్కడే ఆమోదముద్ర పడాలి. ఖజానా కార్యాలయాల నుంచి సమాచారం అందితేనే బ్యాంకులు డబ్బు చెల్లిస్తాయి. రోడ్డు భవనాలు వంటి శాఖలు తమ గుత్తేదారులకు చెక్కులు ఇచ్చినా బ్యాంకులో అవిచెల్లుబాటు లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను ఇక్కడే ఇవ్వాలి. ఇటీవల పంచాయతీరాజ్ మున్సిపాలిటీ విభాగాలకు చెందిన ఉద్యోగులు దాదాపు లక్షల మంది ఖజానాశాఖ పరిధిలోకి రావడంతో వారి జీతభత్యాలను ఈ శాఖ చెల్లిస్తున్నది. దీంతో సిబ్బందిపై పరిహారం పెరిగింది. ప్రభుత్వ శాఖల



అధికారులకు ప్రైవేట్ వాహనాలు సమకూర్చే వ్యక్తులు నెలవారి అద్దె బిల్లులు అందుకోవాలంటే సిబ్బంది చేతులు తడపక తప్పదం లేదు. కనీసం ఐదు శాతం కమిషన్ ఇవ్వాల్సిందేనని వాహన యజమానులు అక్కడక్కడ వాపోతున్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో ఖర్చులకు సంబంధించి బిల్లులు నిత్యం అనేకం వస్తుంటాయి. వీటన్నింటికి గుత్తేదారులు ముడుపులు ఇవ్వాల్సిందే. లేకుంటే బిల్లుల్లో ఏదో ఒకలోపం ఉందంటూ దాన్ని తిరస్కరిస్తారు. పంచాయతీరజ్ సంస్థల నిధులపై ఆర్థికశాఖ ఆంక్షలు సడలించగానే గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్యం తదితర ఖర్చులు బిల్లులను ఒక్కసారి మంజూరు చేయాల్సివచ్చింది. ఆ సమయంలోనూ పలుచోట్ల ముడుపులు చేతులు మారాయి. తాము దాచుకున్న జిపిఎఫ్ మొత్తాలను చెల్లించడానికి చేతులు తడపాల్సి వస్తుందని కొందరు ఉద్యోగులు ఆవేదన పడుతున్నారు. ఆ మధ్య కాలంలో బోధన రుసుముల బకాయిలు విడుదలైనప్పుడు కళాశాలల యాజమాన్యాలకు ఇదే పరిస్థితి ఎదురైంది. నిబంధనలు గాలికి వదిలి బిల్లుల రిజిస్టర్ ఆయా శాఖల అధికారులు ఇచ్చే ధ్రువీకరణ పత్రాలను ఖజానా అధికారులు సరిచూసుకోవాలనే నిబంధన సరిగ్గా అమలు కావడంలేదని చెప్పవచ్చు. దీంతో నకిలీ బిల్లులు వస్తున్నాయేమో తెలియని పరిస్థితి ఏర్పడుతున్నది. పైస్థాయి అధికారులు తనిఖీలు తూతూ మంత్రమయ్యాయి. బిల్లుబిల్లుకు మామూలు నిర్బంధ వసూళ్లకు పాల్పడుతున్న సిబ్బందిపై, ఆపై అధికారులు చర్యలు తీసుకొని అవినీతిని అరికట్టాలి. ఇప్పటికే రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం కార్యాలయాలలో పౌర సేవలు అవినీతి నిరోధించేందుకు ఎసిబి టోల్‌ఫ్రీ నెంబర్‌తోపాటు వాట్సాప్ ఏర్పాటు చేసినా వాటి ద్వారా ఎవరైనా ఫిర్యాదు చేస్తారేమో అన్న భయం లంచగొండి అధికారులలో కాస్తయినా భయం లేకపోవడం కుక్కతోక వంకర లాగే తమ పనితీరు మాత్రం మారలేదనే చెప్పాలి. ఆయా శాఖలపై సంబంధిత అధికారులతోపాటు ఎసిబి అధికారులు వరుస దాడులు నిర్వహించి అవినీతి అధికారులపై కఠినంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణతోనే దేశ ఐక్యత

సంగనభట్ల రామకిష్టయ్య

స్వతంత్ర భారతంలో రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ ఒక ప్రధాన ఘట్టం. ముఖ్యమైన అంశం. దీనికోసం కేంద్ర ప్రభుత్వం వివిధ కమిటీలను నియమించగా, అవి పలు సిఫార్సులు చేశాయి. డిసెంబరు 29 ఫజల్ అలీ కమిషన్ ఏర్పాటు దినం సందర్భంగా రాష్ట్రాల పునర్ విభజన కమిటీల గురించి తెలిపే ప్రయత్నం. ఖాన్ బహదూర్ సయ్యద్ సర్ ఫజల్ అలీ (19 సెప్టెంబర్ 1886- 22 ఆగస్టు 1959) 15 అక్టోబర్ 1951 నుంచి 30 మే 1952 సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, 1952 నుండి 1956 వరకు ఒడిశా గవర్నర్‌గా, 1956 నుండి 1959 వరకు అసోం గవర్నర్‌గా ఉన్నారు. భారతదేశ రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ గురించి సిఫార్సులు చేసిన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్‌కు ఫజల్ అలీ నాయకత్వం వహించారు. బ్రిటిష్ సామ్రాజ్యం నుంచి 1947లో స్వాతంత్ర్యం పొందాకా భారతదేశం వేర్వేరు కేటగిరీలుగా విభజించి ఉంది. పార్ట్-ఎలో అసోం, బీహార్, బొంబాయి, తూర్పు పంజాబ్, మధ్యప్రదేశ్, మద్రాస్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు ఉన్నాయి. పార్ట్ -బిలో హైదరాబాద్, జమ్మూఅండ్ కాశ్మీర్, మధ్యభారత్, మైసూర్, పాటియాలా, తూర్పు పంజాబ్, రాష్ట్రాల యూనియన్ (పిఈపిఎస్‌యు), రాజస్థాన్, సౌరాష్ట్ర ట్రావెన్కోర్-కొచ్చిన్, వింధ్యప్రదేశ్, పార్ట్-సిలో రాష్ట్రాలు పది ఉన్నాయి. అవి అజ్మీర్, కూర్గ్,- కూచ్-బీహార్, భోపాల్, బిలాస్‌పూర్, ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్, కచ్, మణిపూర్, త్రిపుర ఉన్నాయి. పార్ట్ డిలో అండమాన్ అండ్ నికోబార్ దీవులున్నాయి. ఇవన్నీ బ్రిటిష్ వారి రాజకీయ, సైనిక వ్యూహాత్మక ప్రణాళికకు అనుకూలంగా ఏర్పడుతూ వచ్చాయి. స్వతంత్ర్య భారతంలో రాష్ట్రాల సరిహద్దులు పునర్విభజనకు ఒక ప్రాతిపదిక కావాల్సి వచ్చింది. భాషల ప్రాతిపదికన పునర్విభజన జరగాలన్నది ప్రతిపాదనల్లో ఒకటి. 1920నుంచి భారత జాతీయ కాంగ్రెస్ ప్రావిన్సులను భాష ప్రాతిపదికన ఏర్పాటు చేయడానికి కట్టుబడి ఉంది. స్వాతంత్ర్యం వచ్చాక రాష్ట్రాలను భాషా ప్రాతిపదికన పునర్విభజిస్తామన్నది కాంగ్రెస్ లక్ష్యాల్లో ఒకటి. ఇది 1945-46 ఎన్నికల మేనిఫెస్టోలోని హామీల్లో కూడా చేరింది. విభజన సమయంలో మత వైషమ్యాలతో విపరీతమైన రక్తపాతం, హింస చోటు చేసుకోవడం వంటివి భారతదేశపు తొలి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ, తొలి ఉపప్రధాని గృహమంత్రి వల్లభాయి పటేల్ మొదలైన వారిలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుపై వైఖరిలో మార్పు తీసుకువచ్చింది. 1948లో రాజ్యాంగ అసెంబ్లీఅధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ ఎస్.కె.దార్ (అలహాబాద్ హైకోర్టు విశ్రాంత న్యాయమూరిబీ) జె.ఎల్.లాల్ (న్యాయవాది) పన్నాలాల్ (విశ్రాంత భారత సివిల్ సర్వీసెస్ అధికారి)లతో దార్ కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ తన నివేదికను సమర్పిస్తూ పూర్తిగా కానీ, ప్రధానంగా కానీ భాషా ప్రాతిపదికన రాష్ట్రాలను ఏర్పాటు చేయడం దేశ విస్తృత ప్రయోజనాలకు అనుగుణమైనది కాదన్నారు. దార్ కమిషన్ సూచనలను అధ్యయనం చేయడానికి జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభాయిపటేల్, పట్టాభి సీతారామాయ్యలతో జెవిపి కమిటీ వేశారు. కొత్త ప్రావిన్సుల ఏర్పాటుకు ప్రస్తుతం సరైన సమయం కాదనీ ఆ కమిటీ తేల్చి చెప్పింది. రాష్ట్రాల పునర్విభజన కమిషన్ (ఎస్సార్సీ) లేదా ఫజల్ అలీ కమిషన్ డిసెంబరు 29, 1953 భారత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల సరిహద్దులను పునఃసమీక్షించడంలో సలహా ఇచ్చేందుకు ఏర్పరిచింది. కమిషన్‌లో ఫజల్ అలీ కె.ఎం.ఫణిక్కర్, హెచ్.ఎం.కుంజ్రాలు ఉన్నారు. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణలో దేశ ఐక్యతను, రక్షణను బలోపేతం చేసేలా చర్యలు ఉండాలి. భాష, సాంస్కృతికపరమైన సజాతీయత ఉండాలి. ఆర్థిక పరిపాలనాపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. జాతీయాభివృద్ధితోపాటు రాష్ట్రాల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. కమిషన్ చేసిన సలహాల్లో కొన్నింటిని కేంద్ర ప్రభుత్వం 1956నాటి రాష్ట్రాల పునర్విభజన చట్టం, 1956లో పరిగణనలోకి తీసుకుంది. దీనికి అనుగుణంగా 1956లో పార్లమెంట్ రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం, ఏడో రాజ్యాంగ సవరణ చేసింది. ఈ సవరణ ద్వారా పార్ట్-ఎ, పార్ట్-బి, పార్ట్-సి అనే వ్యత్యాసాలను రద్దు చేసి రాష్ట్రాలను పునర్ వ్యవస్థీకరించింది. ఫలితంగా 14రాష్ట్రాలు, ఆరు కేంద్ర పాలిత ప్రాంతాలతో నూతన వ్యవస్థ అమల్లోకి వచ్చింది. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా తెలంగాణ ప్రాంతాన్ని కలుపుకొని ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీకరించారు. ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణతో కలిపి 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరించింది. బొంబాయి రాష్ట్రాన్ని విడగొట్టి గుజరాత్‌ను 15వ రాష్ట్రంగా ఏర్పాటు చేశారు. అసోం రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీకరించి నాగాలాండ్‌ను ఏర్పాటు చేశారు. ఇది 16వ రాష్ట్రంగా ఏర్పాటైంది. పంజాబ్‌ను పునర్వ్యవస్థీకరించి హిందీ మాట్లాడే ప్రాంతాన్ని హర్యానా రాష్ట్రంగా ఏర్పాటు చేశారు. షా కమిషన్ సూచన మేరకు చండీగఢ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా గుర్తించారు. పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలతో కలిపి కేంద్రపాలిత ప్రాంతమైన హిమాచల్‌ప్రదేశ్‌కు రాష్ట్ర హోదా కల్పించారు. ఇది 18వరాష్ట్రం. ఈశాన్య రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం ద్వారా మూడు కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేశారు. కేంద్రపాలిత ప్రాంతమైన మణిపూర్‌ను 19వ రాష్ట్రంగా మార్చారు. కేంద్రపాలిత ప్రాంతమైన త్రిపురను 20వ రాష్ట్రంగా మార్చారు. అసోంలోని ఉపరాష్ట్రంగా ఉన్న మేఘాలయను పూర్తి రాష్ట్రంగా మార్చారు. 36వ రాజ్యాంగ సవరణ ద్వారా సిక్కింకు సంపూర్ణ రాష్ట్ర ప్రతిపత్తి కల్పించారు. సిక్కిం 22వ రాష్ట్రంగా ఏర్పాటైంది. కేంద్రపాలిత ప్రాంతమైన మిజోరాంకు 53వ రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్ర హోదా కల్పించారు. ఇది 23వరాష్ట్రంగా ఏర్పాటైంది. అరుణాచల్‌ప్రదేశ్‌కు 55వ రాజ్యాంగ సవరణ ద్వారా సంపూర్ణ రాష్ట్ర హోదాను కల్పించారు. 56వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్రపాలిత ప్రాంతమైన గోవాకు సంపూర్ణ రాష్ట్ర ప్రతిపత్తి కల్పించారు. గోవా, దయ్యూడామన్‌లను కలిపి కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేశారు. ఇందుకోసం 1962లో 12వ రాజ్యాంగ సవరణ చేశారు. మధ్యప్రదేశ్‌రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించి చత్తీస్‌గఢ్‌ను 26వ రాష్ట్రంగా ఏర్పాటుచేశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీకరించారు. ఉత్తరాఖండ్ 27వ రాష్ట్రంగా ఏర్పాటైంది. బీహార్ రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించి 28వ రాష్ట్రంగా జార్ఖండ్‌ను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్ వ్యవ స్థీకరించి 10 జిల్లాలతో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
గురువారం 29 డిసెంబర్ 2022






## శ్రీ విశాఖ శారదా పీఠాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ వంశీకృష్ణయాదవ్

**పీఠాధిపతుల ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్సీ**

విశాఖపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త

విశాఖపట్నం శారదా పీఠంలో శారదా పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి, శ్రీ సాత్మనందేంద్ర ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ కలిసి శ్రీ స్వామివార్ల ఆశీర్వాదం తీసుకున్నారు. ముందుగా ఆశ్రమంలో శ్రీ రాజశ్యామల అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలను ఎమ్మెల్సీ వంశీకృష్ణయాదవ్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్న చంద్రబాబు

**-టీడీపీ హయాంలో ఉత్తరాంధ్రకు తీవ్ర అన్యాయం-ప్రధానితో సీఎం జగన్ సమావేశం ఫలప్రదం-ఎంపీ విజయసాయిరెడ్డి**

విశాఖపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త



తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నాడని వైఎస్ఆర్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. పద్నాలుగేళ్ల ముఖ్యమంత్రిగా ఇష్టారాజ్యంగా అధికారం చెలాయించిన నారా చంద్రబాబు నాయుడుకు నిజంగానే భయం పట్టుకుందని, అందుకే ఈ ప్రభుత్వానికి భయం మిగతా11లో



# ఇష్టారాజ్యం

6లో



**సిఫార్సులు ఉంటేనే పనులు**
**సామాన్యులను పట్టించుకోని యంత్రాంగం**
**అధికార పార్టీ సేవలో అధికారులు**

# త్వరలోనే కొత్త ఐటీ పాలసీ

**- యాంకర్ ఐ.టీ కంపెనీలను విశాఖకు తీసుకువస్తాం - ఫిబ్రవరిలో ఐ.టీ ఇన్సెంటివ్‌లు విడుదలకు చర్యలు - విశాఖ ఐటీ ముఖచిత్రాన్ని మార్చనున్న గ్లోబల్ టెక్ సమ్మిట్ : రాష్ట్ర పరిశ్రమల, ఐటీ శాఖ మంత్రి అమర్నాథ్ వెల్లడి**




విశాఖపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త

త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఐటీ పాలసీని తీసుకురానుందని రాష్ట్ర పరిశ్రమల ఐ.టీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియజేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 16, 17 తేదీలలో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ టెక్ సమ్మిట్ ఏర్పాట్లు తదితర అంశాలపై పల్సస్ గ్రూప్ లిమిటెడ్ సీఈవో గేదెల శ్రీనుబాబు నేతృత్వంలో బుధవారం ఒక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సామవేశంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఐటీ రంగంలో హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలతో విశాఖ పోటీపడుతోందని చెబుతూ వచ్చే ఏడాది కాలంలో విశాఖ నగరానికి పలు ఐటీ దిగ్గజ కంపెనీలు రాబోతున్నాయని వివరించారు. విశాఖను బీచ్ ఐటీ డెస్టినీగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మిగతా11లో

## సామాజిక జీవనం నిరాదరణకు గురికాకూడదనే సీఎం జగన్ పోరాటం

**రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**



విశాఖపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త



కె కోటపాడు కింతాడ గ్రామ సచివాలయం పరిధిలోని కూంద్రపువానిపాలెం, రామచంద్రాపురం, బత్తివానిపాలెం, గంగాభవాని పాలెం, గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి పంచాయితీరాజ్ మిగతా11లో

## ఆర్టీసీ అండర్ పాత్‌ను పరిశీలించిన నగర మేయర్

**-పారిశుద్ధ్య నిర్లక్ష్యంపై శానిటరీ ఇన్స్పెక్టర్‌ను సస్పెండ్ చేయండి : నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి**



విశాఖపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త

ఆర్టీసీ అండర్ పాత్‌లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యులు అయినందున నగరంలో అత్యంత ర్పమాదకరమైన యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్లను గుర్తించారని, వాటిలో ముఖ్యంగా ఆర్టీసీ కాంప్లెక్స్ అండర్ పాత్ ఒకటని ప్రమాధాల నివారణకు స్థాయి సంఘంలో నిధులు కేటాయించినందున ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల ఆర్టీసీ కాంప్లెక్స్ అండర్ పాత్లో చాలా ప్రమాదాలు కారణమైన గోడ అంచులకు డార్క్ కలర్ పెయింటింగ్ స్పీడ్ బ్రేకర్లు మెర్రర్లు మొదలైనవి అనందుకన ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని వీటిని అధిగమించేందుకు 42 లక్షల రూపాయలతో గోడలకు లైట్ కలర్ రంగులు, రబ్బర్లు స్పీడ్ బ్రేకర్లు మిర్రర్లు, కాలువలు, బ్లాక్ అండ్ వైట్ ఎలా మీలైట్ మార్కింగ్ తదితరు పనులు చేప్టేందుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. అండర్ పాత్ వద్ద పారిశుధ్యం నిర్వహణ సరిగా లేనందున ఆ ప్రాంతమంతా వ్యర్థాలతో దుర్వాసన వస్తుండడం గమనించి 31వ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ కామేశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావును ఆదేశించారు. వెంటనే ఆ ప్రాంతమంతా శుభ్రపరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో సూపరింటెండెంట్ సత్యనారాయణ రాజు, కార్యనిర వ్రహణా ఇంజనీర్ డివి రమణమూర్తి సహాయ ఇంజనీర్ పార్వతి, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు

విశాఖపట్నం,డిసెంబర్ 28, ప్రభాతవార్త



జనవరి 2వ తేదీన ముక్కోటి ఏకాదశి సందర్భంగా కోవిడ్ నిబంధనలు పాటిస్తూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు దేవాదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ కె శిరీష తెలిపారు. బుధవారం వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా జిల్లాలోని కార్యనిర వ్రహణాధికారులతో సమా వేశమై ముక్కోటి ఏకాదశి సందర్భంగా దేవాలయములలో భక్తులకు రద్దీకి తగ్గట్టుగా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ముఖ్యముగా కట్టుదిట్టమైన క్యూలైన్లు, పెండల్స్ మంచినీటి సౌకర్యం ప్రసాదవితరణ శానిటిషనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. దేవాలయం కు 10వేలు పైబడి భక్తులు వచ్చే అవకాశము ఉన్నవారు. రెవెన్యూడివెజనల్ అధికారి సమక్షంలో అన్ని శాఖల వారితో కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసుకొని తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అదే విధంగా రద్దీ సమయములో సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా వి ఐ పి ల దర్శనం కోసం ఒక సమయము కేటాయించాలన్నారు. జిల్లాలోవైష్ణవ ఆలయాలు శ్రీ వైభవ వెంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో భూసమేత విజయ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానం అయ్యప్పనగర్ ఎంబర్ మాన్నార్‌స్వామివారి ఆలయము కంచరవీధి, ,సీతా రామ స్వామివారి దేవ స్థానం చెంగలరావుపేట శ్రీ వెంకటేశ్వర వినాయక స్వామి వారి దేవస్థానం అల్లిపురం, శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవస్థానం పోర్టు, శ్రీ జగన్నాధస్వామివారి ఆలయం ఎల్ బి కాలనీ, శ్రీ ప్రసన్న పాండురంగ స్వామి వారి ఆలయము పాండురంగపురం, శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవస్థానం పెందుర్తి, శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆలయము నాయుడుతోట, శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం రవినగర్ ఉన్నాయి.

# భార్యల పదవులతో... భర్తలు పెత్తందారీతనం

**- పాలించేసత్తా ఉన్నా,, భర్తల ఒత్తిళ్ళకు లోనై - ఇళ్ళకే పరిమితమవుతున్న మహిళా ప్రజాప్రతినిధులు**

**- పదవుల్లో లేకపోయినా భార్యల పదవులపేరుతో భర్తల భారీ పెక్కీలు - హోదాలేని మగ ప్రజాప్రతినిధులకు ఇది న్యాయమేనా అని ప్రశ్నిస్తున్న మహిళలు**



పాయకరావుపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త

మహిళలలో రాజకీయ చైతన్యం తీసుకురావాలనే ప్రభుత్వం ఉద్దేశ్యం ఎక్కడా నెరవేరడం లేదు. కట్టుకున్న భర్తలే వాళ్ళను ఇళ్ళకు పరిమితంచేసి వారి స్థానంలో పదవుల హోదా అనుభవిస్తున్నారు.కొన్ని దశాబ్ధాల క్రితం మహిళలు రాజకీయంగా పూర్తిగా వెనుకబడిపోవడంతో అప్పటి ప్రభుత్వాలు కూడా మహిళలకు రాజకీయంగా పెద్దపీట వేయలేదు. తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చినప్పటినుంచి రాజకీయంగా మహిళలకు అవకాశాలు మెరుగుపరిచారు. అలా దశల వారీగా మిగతా11లో







**తాజంగిలో రాష్ట్ర గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండె పర్యటన**

వార్త 10లో

**జనవరి 1న 'పాకుడు రాళ్లు' నాటక ప్రదర్శన**

వార్త 11లో



**ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ శ్రేణులంతా సిద్ధం కావాలి**



10లో

# రైతులకు శాశ్వత భూహక్కు పత్రాలు



**కురుపాం, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** కురుపాం నియోజకవర్గ పరిధిలో గల 1363 మంది రైతులకు శాశ్వత భూహక్కు పత్రాలను మాజీ ఉప ముఖ్యమంత్రి, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి చిన్నమేరంగిలో తన క్యాంపు కార్యాలయంలో బుధవారం పంపిణీ చేశారు. కురుపాం, జియ్యమ్మవలస, కోమరాడ, గుమ్మలక్ష్మిపురం మండలాల్లో రీ సర్వే పూర్తయిన గ్రామాలకు చెందిన రైతులకు కొత్త పాసుపుస్తకాలు అందించడం జరిగింది. నియోజకవర్గ పరిధిలో 1363మంది రైతులకు పాసు పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో కురుపాం, కొమరాడ, జియ్యమ్మవలస, గుమ్మలక్ష్మిపురం మండలాల తహాశీల్దార్‌లు రమేష్ కుమార్, రాధాకృష్ణ రైతులు పాల్గొన్నారు.

# మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు వెంటనే ప్రారంభించండి



**పార్వతీపురం/గరుగుబిల్లి, డిసెంబరు 28 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని రాష్ట్ర వైద్య సేవలు మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ వైస్‌చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డి.మురళీధర్‌రెడ్డి అధికారు లను ఆదేశించారు. జిల్లా ఆసుపత్రి సమీపంలోని 5.20 ఎకరాల వైశాల్యంలో రెగ్యులర్ నిధులు అంచనా విలువ సుమారు రూ.49.26 కోట్లతో నిర్మించనున్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి స్థలాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ భవనాలను, వసతుల వివరాలను ఏపిఎమ్ఎస్ఐడిసి అధికారులు మ్యాప్ ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్న దృడ సంకల్పంతో ఉన్నందున సూపర్ స్పెషాలిటీ పనులను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. నిధులు కేటాయించినందున 50 పడకల నిర్మాణానికి అవసరమైన టెండర్ ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. అనంతరం జిల్లా ఆసుపత్రిని నిశితంగా పరిశీలించారు. వసతులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి భవన మరమ్మత్తులకు, ఆధునీకరణ పనులు ప్రతిపాదనలు పంపించామని ఎం.డి దృష్టికి కలెక్టర్ తీసుకువెళ్లగా అనుమతులు మంజూరు చేస్తామని ప్రతిపాదిత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిం చాలని, ప్రైవేట్ ఆస్పత్రులకు చీటీలు పంపించి వైద్యం చేయించే విధానం ఉండరాదని ఆసుపత్రి సూపరిండెంట్ డా.వాగ్దేవికి సూచించారు.

**మెడికల్ కళాశాలకు స్థల పరిశీలన :**

గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర గ్రామంలోని వైఎస్ఆర్ ఉద్యానవన విశ్వవిద్యాలయం దగ్గర మెడికల్ కళాశాల నిర్మాణానికి ఏపిఎంఎస్ ఐడి ఎండి మురళీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంయుక్తంగా స్థల పరిశీలన చేశారు. ఉద్యాన వన విశ్వవిద్యాలయానికి సంబంధించిన స్థలం, మెడికల్ కళాశాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని మ్యాప్ ద్వారా జిల్లా కలెక్టర్ వివరించారు. మెడికల్ కళాశాలకు ప్రతిపాదించిన స్థలం చాలా అనుకూలంగా, ప్రశాంత వాతావరణంలో ఉందని, అవసరమైన స్థలాన్ని రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి సిద్ధం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్, ఆర్డిఓ కె.హేమలత, ఏపీ ఎంఎస్ ఐడీసీ సూపరిండెంట్ ఇంజనీర్ శివకుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్ సత్య ప్రభాకర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ ప్రసన్న కుమార్, తాసిల్దార్ రఫీ జాన్, రెవెన్యూ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# జెఎన్‌టియూకు ఆర్టీసీ బస్సు నడపాలి



**విజయనగరం రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** విజయనగరం జెఎన్‌టియూ యూనివర్సిటీకి ఆర్టీసీ బస్సు నడపాలని విద్యార్థులు కోరుతున్నారు. ఈ కళాశాల విజయనగరం శివారులోని కొండ ప్రాంతంలో ఉన్నందున కళాశాలకు వెళ్లేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నామని, ఈ పరిస్థితుల్లో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి వ్యయ ప్రయాసలకు గురవుతున్నామని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఉదయం, సాయంత్రం వేళల్లో జె.ఎన్.టి.యుకు ఆర్టీసీ బస్సు నడపాలని కోరుతున్నారు. విద్యార్థులతో కళాశాల అధ్యాపకులు, సిబ్బందికి ఆర్టీసీ బస్సు సేవలు ఉపయోగపడతాయని చెబుతున్నారు. గతంలో మాదిరిగానే బస్సు సేవలను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

# వైద్య రంగానికి డాక్టర్ తారకేశ్వర్ వన్నె తెచ్చారు



**గజపతినగరం, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని డాక్టర్ తారకేశ్వరరావు వైద్య రంగానికే వన్నె తెచ్చారని లయన్స్ మాజీ గవర్నర్ ప్రేమ సమాజం అధ్యక్షులు డాక్టర్ బి.ఎస్.ఆర్ మూర్తి అన్నారు. ఈ నెల 31న విశాఖ ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో ప్రొఫెసర్‌గా పదవీ విరమణ చేయనున్న డాక్టర్ తారకశ్వరావు దంపతులను మంగళవారం రాత్రి లయన్స్‌క్లబ్ చైత్యన్య భారతి సంయుక్తంగా పౌరసన్మాణం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో పేరెన్నిక గన్న వైద్యులలో తారకేశ్వరరావు ఒకరని కొనియాడారు. సభకు అధ్యక్షతన వహించిన డాక్టర్ ఎ.ఎల్ నాయుడు, గౌరవాధ్యక్షులు డాక్టర్ వి.కృష్ణారావు, ఆత్మీయ అతిథి బెల్లాన లక్ష్మణరావు, డాక్టర్‌గా ఆయన ఈ ప్రాంతంలో చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్రపతి అవార్డుగ్రహీత బొంతలకోటి వందన సమర్పణ గావించారు.

# బోయ వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చవద్దు



**సాలూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** నిజమైన గిరిజనులకు అన్యాయం చేయవద్దని జీఓ నెం. 52 ను తక్షణమే రద్దు చేయాలని, జనవరి 6న పట్టణ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా జయప్రదం చేయాలని బుధవారం సిఐటియు కార్యాలయంలో గిరిజన సంఘం నాయకులు ఆధ్వర్యంలో గోడ పత్రికలు విడుదల చేశారు. అనంతరం గిరిజనసం జిల్లా అధ్యక్షులు సీదరపు అప్పారావు, మండల అధ్యక్ష గెమ్మెల జానకిరావు మాట్లాడుతు జివో. నెం 52 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ జాబితాలోకి ఇతర 15 కులాలను చేర్చాలని ప్రయత్నం చేస్తుందన్నారు. గిరిజన చట్టాలు హక్కులు అమలు చేయకపోగా గిరిజన ఆదివాసీ ప్రజలకు తీవ్ర ద్రోహం చేస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీరు మార్చుకోవాలని తెలిపారు.జిల్లా మొత్తం మీద దీనికి వ్యతిరేకంగా జరిగే దర్నా ,నిరసన కార్యక్రమాలకు గిరిజన సంఘాలు, ఆదివాసీలు కదిలిరావాలని జయప్రదం చేయాలని కోరారు. గిరిజన సంఘం మండల కమిటి నాయకులు కూనేటి. చినబాబు, సుకురు గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెరటి కోళ్ల పథకం ద్వారా ఆర్థిక ఆదాయం పెంపొందించుకోవాలి



**గుర్ల, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** పెరటి కోళ్ళు పథకం ద్వార మహిళా సంఘాల బలోపేతం చేయడానికి దోహద పడుతుందని జిల్లా వైయస్సార్ పార్టీ ప్రధాని కార్యదర్శి కెవి సూర్య నారాయణ రాజు అన్నారు. బుదవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో పేరట కోళ్ల పంపిణీ మరియు మునగ మొక్కల పంపిణీ కార్యక్రమం లోపులిరాజు, జెడ్పిటిసి శీర అప్పల నాయుడు, పొట్నూరు సన్యాసి నాయుడు పాల్గొని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరటి కోళ్ళు పెంపకం తో అభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో పొట్నూరు సన్యాసి నాయుడు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు గారు, లివైస్ ఎంపీపీలి తోట తిరుపతిరావు,జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కేంగువ మధు, బోళ్లమణి, ఏసీ ,ఏబీఎన్ ఎఫ్ పి ఓ ఏపిఎం మండల సమైక్య అధ్యక్షరాలు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో జగన్ శాశ్వతంగా నిలిచిపోయారు

## మంత్రి బొత్స సత్యనారాయణ





**శృంగవరపుకోట, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** ప్రజల గుండెల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ శాస్వతంగా నిలిచి పోయారని రాష్ట్ర విధ్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. బుధవారం లకవరపుకోట మండలం సంతపేట సమీపంలో శాంభవి లేఅవుట్ లో ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు అధ్యక్షతన వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్ల నియోజకవర్గ విశృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మంత్రి బొత్స ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం వైసీపీ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. రాజకీయాలకతీతంగా సీఎం జగన్ పరిపాలన అందిస్తున్నారని తెలిపారు. విధ్య, వైద్య, వ్యవసాయ రంగంలో సీఎం జగన్ ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చారన్నారు. ప్రతీ పేదవాడు ఉన్నత స్థాయికి ఎదగాలనే ఒక సంకల్పంతో విధ్యారంగానికి పెద్ద పీట వేశారని బడ్జెట్‌లో వేల కోట్ల రూపాయలు కేటాయించారన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతీ ఒక్కరూ క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనువాసరావు మాట్లాడుతూ వాలంటీర్లు, సచివాలయాల వ్యవస్థలను ఏర్పాటు చేసి నేరుగా ప్రజల వద్దకే పరిపాలన అందించిన ఘనత సీఎం జగన్ కేదక్కిందన్నారు. ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ దేశంలో ఏరాష్టంలో లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేసి సీఎం జగన్ చరిత్ర సృష్టించారన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు, మాజీ ఎమ్మెల్యేలు శోభా హైమావతి, తైనాల విజయకుమార్,రాష్ట్ర వైసీపీ కార్యదర్శి రొంగలి జగన్నాదం ,డిసిసిబి అధ్యక్షులు చినరామునాయుడు, వెలమకార్పోరేషన్ చైర్మన్ నెక్కలనాయుడుబాబు, నియోజకవర్గ వైసీపీ నేతలు,ఎంపిపీ, జడ్పీటీసీలు, సర్పంచ్, ఎంపిటిసిలు, కార్యకర్తలు, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర, మూడు చక్రాల వాహనాల కొనుగోలుకు రుణాలు

## – డీసీసీబీ సీఈఓ కెంబూరు జనార్ధన వెల్లడి





**విజయనగరం, కార్పొరేషన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘాలు, డీసీసీబీ బ్రాంచ్‌ల ద్వారా ద్విచక్ర, మూడు చక్రాల వాహనాల కొనుగోలుకు విరివిగా రుణాలు మంజూరు చేయాలని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ముఖ్య కార్యనిర్వాహణాధికారి కెంబూరు జనార్ధన ఆదేశించారు. బుధవారం బ్యాంకు ప్రధాన కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 19 బ్రాంచ్‌ల ద్వారా వాహన కొనుగోలుకు ఐదు కోట్ల రూపాయల వరకు రుణాలు ఇవ్వాలని చెప్పారు. మార్చి నెలాఖరునాటికి ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో వాయిదామీరిన రుణబకాయిల వసూళ్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆయన తెలిపారు. వాయిదామీరిన రుణాల వసూళ్లపై ఎప్పటికప్పుడు సమీక్షించుకుని, చట్టపరంగా తీసుకోవాల్సిన చర్యలపై కూడా దృష్టిసారించాలన్నారు. ముఖ్యంగా నాన్‌పెర్ఫార్మేషన్ అసెట్స్ (ఎన్‌పిఎ)గణనీయంగా తగ్గించాలని, ఎట్టిపరిస్థితుల్లోను గత ఏడాది కన్నా తక్కువగా ఉండేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లాలోని సహకార నిధి కింద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా డిపాజిట్లను సేకరించాలని, ఒక్కొక్క సంఘం నుంచి కనీసం ఐదు లక్షల రూపాయలు డిపాజిట్లు సేకరించాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో డీసీసీబీ జనరల్ మేనేజర్ కంది చంద్రరావు, డీజీఎంలు పి.విజయలక్ష్మి, కె.వి.వి.ఆర్.ఎన్ సత్యనారాయణ (వాసు), సి.హెచ్.ఉమామహేశ్వరావు, ఎజిఎం లక్ష్మణరావు, బ్రాంచి మేనేజర్లు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధే వైసీపీ ప్రభుత్వ తమ ధ్యేయం



**బొబ్బిలి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** సంక్షేమం అభివృద్ధి తన ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి మీ ఆస్వీరవాదం ఉంటుండాలని ఎమ్మెల్యే శంబంగిశంబంగివెంకటచిప్పలనాయుడు అన్నారు. బుదవారం పట్టణపరిదిలొ 2వ సచివాలయం 7వార్డులో నిర్వహించిన గడప గడపకు కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించి ప్రజలకు ఎల్లవేల ఆనేక సంక్షేమ పథకాలు పెట్టి ప్రజారంజకమైన పాలన సాగిస్తున్న మన ముఖ్యమంత్రికి మీరంతా అండగా ఉండి మళ్ళీ మన జగన్మోహనరెడ్డి అధికారంలోకివస్తే ఆనే క సంక్షేమపథకాలతో మీముందుకు వస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌సావు వెంకట మురళీకృష్ణ రావు. మండలపార్టీ అద్యక్షులు శంబంగివేణుగోపాలనాయుడు, కౌన్సిలర్లు సునీత, మున్సిపల్ కమీషనర్ ఎస్.శ్రీనివాసరావు తదితర సలబ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ట్యాబ్లను సద్వినియోగం చేసుకోవాలి



**గుర్ల, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి ఎనలేని జిల్లా వైఎస్ఆర్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణ రాజు అన్నారు బుధవారం గుజ్జింగివలస జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు టాబ్లు పంపిణీ కార్యక్రమం పాల్గొని మాట్లాడుతూ గతంలోని పాఠశాలలకు, నేటి పాఠశాలలకు ఉన్న తేడాను గమనించాలని కోరారు. ఎప్పుడు లేనివిధంగా ప్రభుత్వ పాఠశాలలు సర్వాంగ సుందరంగా మారాయిని, అదనపు తరగతి గదుల నిర్మాణం కూడా చేపడుతున్నామని అన్నారు. సుమారు 40వేల రూపాయలు విలువచేసే ట్యాబ్ ను 8వ తరగతి విద్యార్థులకు అందజేస్తున్నామని తెలిపారు., ఇందులో లెర్నింగ్ మెటీరియల్ మూడుసంవత్సరాలు పాటువిద్యార్థులకు పనికొస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూతతో విద్యార్థులుబాగా చదివిమంచిభవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో జడ్పిటిసి శీర అప్పలనాయుడు, పొట్నూరు సన్యాసినాయుడు, జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ బంగారు నాయుడు, మాజీ ఎంపీపీ అట్టాడ రామకృష్ణ స్థానిక నేతలు, రెడ్డి అప్పల నరసయ్య, అట్టాడ అప్పలరాజు, వెంపడాపు సూర్యనారాయణ, రెడ్డి మురళి తదితర అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శతశాతం హామీలను అమలు చేసిన ఘనత సిఎం జగన్‌దే

## – నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి



**విజయనగరం, కార్పొరేషన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను శతశాతం అమలు చేస్తున్నారని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టలేని విధంగా ప్రజారంజక పాలన సాగిస్తూ ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌దేనని చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 12వ వార్డులోని పెద్దపల్లి వీధిలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీస్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామితో పాటు మేయర్ విజయలక్ష్మి ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు నేరుగా ప్రభుత్వ పథకాలను అందించిన ఘనత సీఎం జగన్‌దేనని ఆమె అన్నారు. 12వ వార్డు సభ్యురాలు రేగాన రూపాదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధితో సమపాలన సాగుతోందన్నారు. అందువల్లే ప్రజల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రత్యేక దృష్టిసారిస్తూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ ఎస్.వి.వి.రాజేష్, 15వ వార్డు సభ్యుడు అల్లు చాణక్య, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యుడు బొంగ భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వ్యవస్థలు నాశనం : మాజీ ఎమ్మెల్యే



**శృంగవరపుకోట, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని ఎస్.కోట టిడిపి పార్టీ మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. బుధవారం మండలంలోని భవానీనగర్, అంబుదాసుపాలెం గ్రామాల్లో మనఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, టీడీపీ నేతలు శ్రీనువాసరావు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
గురువారం, 29 డిసెంబర్ 2022

# టిడిపి అబద్ధపు ప్రచారాన్ని తిప్పికొట్టాలి



**డెంకాడ (ప్రభాత వార్త) :** ప్రజలకు మరింత చేరువై వారి మద్దతుతో 2024 ఎన్నికల్లో వైసిపి జెండాను మరో మారు రెపరెపలాడించేలా సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రానున్న ఏడాదిన్నర కాలంలో ప్రబుత్వంతో సమానంగా పార్టీ పరంగా ప్రజలకు సేవలు అందించాలని స్పష్టం చేశారు. టిడిపి అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వైసిపి నెల్లిమర్ల నియోజవర్గ విస్తత స్థాయి సమావేశం మోపాడ సమీపంలోని భూమాత లేఔట్‌లో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ 2024 ఎన్నికలే లక్ష్యంగా ప్రభుత్వంతో పాటు సమాంతరంగా పార్టీ పరంగా ప్రజలకు సేవలు అందించడంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టిన సచివాలయ కన్వీనర్ల సేవలు వచ్చే జనవరి 1 నుంచి ప్రారంభం కానున్నాయని తెలిపారు. పెరిగిన పింఛన్‌తో పాటు సీఎం లేఖలను వాలంటీర్లతో పాటు కన్వీనర్లు లబ్ధిదారుల వద్దకు వెళ్లి అందించాలన్నారు. త్వరలోనే 50ఇళ్లకు ఇద్దరు చొప్పున నియమించే గృహ సారథులు జనవరి 29న ప్రభుత్వం మంజూ చేసే మూడో విడత వైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని వివరించాలన్నారు. ఎటువంటి అనుమతులూ లేకుండా ఎన్నికల ముందు భోగాపురం ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన చేయడమేనా టిడిపి చేసిన అభివృద్ధి అని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు బీసీ నినాదం చేస్తున్నాడని, 2014 2019 మధ్య విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో బిసిలకు మంత్రి పదవులు ఎందుకు ఇవ్వలేకపోయాడన్నారు. చంద్రబాబు నాయుడుకు బుర్ర చెడిపోయిందని ఏవేవో మాట్లాడుతున్నాడని హేళన చేశారు. వైసిపి జిల్లా అధ్యక్షులు మజ్జిశ్రీనివాసరావు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి సేవలను లబ్ధిదారుల ముంగిటకే తీసుకొచ్చారన్నారు. ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ 2014 ఎన్నికల ముందు ఇచ్చిన 600 హామీల్లో ఎన్ని అమలు చేశారో టిడిపి నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్ బాబు, నియోజకవర్గ పరిశీలకులు అంధవరపు సూరిబాబు, ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్, ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫించన్లు తొలగించడం సరైన పద్ధతి కాదు

## జనసేన నాయకులు గురాన అయ్యలు



**విజయనగరం (ప్రభాత వార్త) :** సామాజిక పింఛన్ల తొలగింపు నిమిత్తం నోటీసులు జారీ చేస్తున్న వైకాపా తీరును జనసేన నాయకులు గురాన అయ్యలు వ్యతిరేకించారు. ఈమేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ప్రతి నెలా ఇచ్చే పింఛన్లను తగ్గించుకొనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కసరత్తు పేదలను ఇబ్బందుల పాలుజేసే విధంగా వుందన్నారు. తొలగించేం దుకు చూపించిన కారణాలు కూడా సహేతుకంగా లేవన్నారు. విద్యుత్ బిల్లు పెరిగిందనో, ఇంటి విస్తీర్ణం ఎక్కువైందనే రద్దు చేయాలని చూడడం విచిత్రంగా ఉందన్నారు. అలాగే సచివాలయాల్లో పని చేసే వాలంటీర్లను పార్టీ కార్యకర్తలుగా రాజకీయ ప్రయోజనాలకు వైకాపా ప్రభుత్వం ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. వాలంటీర్‌లతో వైసీపీ సమావేశాలు నిర్వహించడం దారుణమన్నారు.

# రాళ్ళవాకలో ఆర్డీఒ పర్యటన



**బొండపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** మండలంలోని రోళ్లవాక గ్రామంలో బుధవారం ఆర్డీఒ సూర్యకళ పర్యటించారు. ఈ మేరకు ఆమె చెరువులు, గ్రామ కంఠం తదితర అంశాలపై వాస్తవ పరిస్థితులను అధ్యయం చేశారు. ప్రభుత్వం భూ రీసర్వే చేస్తున్న నేపథ్యంలో ఈమె ఈ క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులపై కుణ్ణంగా అద్యయం చేశారు. ఈమె వెంట తహాశీల్దార్ శ్రీనివాసమిశ్రా, విఆర్ఓ కె.రమేష్ బాబు, పలువురు రైతులు ఉన్నారు.

# పేదల చదువుకు ప్రభుత్వం పెద్దపీట



**గరుగుబిల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, పేదలకు కార్పొరేట్ స్థాయిలో విద్యా బోధన అందేలా విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు అన్నారు. మండల పరిధిలోని రావివలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు డిజిటల్ విధానంలో బధన అందించాలనే లక్ష్యంతో బైజ్యూస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు నేరెడుబిల్లి జన్ధానరావు, గంట తాతబాబునాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**VIZIANAGARAM MUNICIPAL CORPORATION**

**e-Proc. Short NIT No.579/22/E/TO/2022-23, Dt.28-12-2022**

Roads, Drains, Culverts, S/D & Flexing of MS Clamps Pipes with EESL LED Street Lights, Engaging of Man Power for Various Purpose etc., Under 14th FC Grant, GGMP & General funds. Beauitification with Greenery at Pedda Cheruvu Bund Under 15th FC Grant.

| | |
|---|---|
| Appeox. No.of works & Est. cost | 22 Works, Rs.247.65 Lakhs |
| Download start date & time | 30-12-2022, 3.30 P.M. |
| Download end date & time | 07-01-2023, 3.30 P.M. |
| Bid Submission Closing Date&Time | 07-01-2023 4.00 P.M. |
| Bid opening date & time | 07-01-2023 4.30 P.M. |

Contact Nos. 9849906481, 9849908296.
Further details can be seen at www.apeprocurement.gov.in
For COMMISSIONER

**పబ్లిక్ నోటీసు**

**ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్**
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమసంస్థ యొక్క అనుబంధ సంస్థ)
రి.నెం. ABC-CS/006/2015

HO : ABCCS, Endowments Commissionerate Campus, Gollapudi, Vijayawada-521225, Phone: 0866-6650307.
BO: ABCCS, 8-25-9, Sainagar, Thotapalem, Vizianagaram-535002, Ph: 08922-228822.

ఈ ప్రకటనలోని వారి తాలుకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిపై సొసైటీ నందు తనఖా పెట్టి సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖా పై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిస్టర్ పోస్ట్ విత్ ఏక్ నాలెడ్జ్ మెంట్ ద్వారా మా బ్యాంకుకు తెలియపరచవలసినదిగా కోరుతున్నాము.

| Sl.No | Applicant Name & Address | Description of the Property |
|---|---|---|
| 1. | Smt. Oruganti.ArunaKumari, App No: 85994 W/o. O. Surya Subrahmanyam, Ph No: 8340070383 | The property an extent-of 150 Sq. yards of site with RCC roofed constructions, in R.S No: 274/26, Plot No: 9, **Patta No: 506, Assessment No: 377 situated at Malliveedu (V), Jammadevipet (P), Lakkavarapukota** (M), Vizianagaiam District. Value: Rs. 27.12 Lakhs |

VIZIANAGARAM
Date: 27.12.2022

Branch Manager
M V N MURTY
Cell: 9281029462/8555833588

## సార్వత్రిక టీకా కార్యక్రమాన్ని సందర్శించిన డిఇఓ



పార్వతీపురం రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

పట్టణంలో శుక్రవారం 27,28 వార్డుల్లో నిర్వహించిన సార్వత్రిక టీకా కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ( డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు సందర్శించారు. టీకా నిర్వహణ కార్డులను పరిశీలించి సంబంధిత ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో యధావిధిగా ఆన్‌లైన్ నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. తదుపరి స్థానిక సచివాలయంలో సెక్రటరీ నిర్వహించిన సమావేశంలో పాల్గొని సచివాలయం సిబ్బందికి,వాలంటీర్లకు కోవిడ్‌కు సంబందించి చేపట్టాల్సిన అవగాహన కార్యక్రమాలపై వివరించారు. అనంతరం 24 వ వార్డుకు సంబందించిన అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల పర్యవేక్షణ రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అదే విధంగా పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ చేశారు. తదుపరి 23వ వార్డులో అంగన్వాడీ కేంద్రంలో 15 నుండి 30 వ వార్డు వరకు చెందిన అంగన్వాడీ సిబ్బందికి నిర్వహించిన సమావేశంలో డిఐఒ జగన్మోహన్ పాల్గొని పలు కార్యక్రమాలపై వివరించి, సూచనలు చేశారు. ముఖ్యంగా ఐదు సం.లోపు పిల్లల్లో శ్వాసకోశ, న్యూమోనియా లక్షణాలను గుర్తించడం, పర్యవేక్షణ కు సంబందించిన శాన్స్ ప్రోగ్రాం పై అవగాహన , బరువు తక్కువ పౌష్ఠికాహారం లోప పిల్లల ను గుర్తిస్తే పర్యవేక్షణ విధానం , రికార్డుల నమోదు మరియు వీరిని జిల్లా ఆసుపత్రిలో ఉన్న ఎన్‌ఆర్‌సి కేంద్రానికి అడ్మిట్ చేయు ప్రక్రియ, అదేవిధంగా వస్తున్న సం. జనవరి ఒకటి నుండి పిల్లల్లో వేయనున్న ఎఫ్ఐపివి మూడవ డోసు టీకా మొదలగు అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైస్సార్ పుష్ప, అమ్మ రాజులు, జయ గౌడ్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## రూ. 65 లక్షలతో రోడ్డు అభివృద్ధి పనులు



కురుపాం, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

మండలంలో మూలిగూడ నుంచి గుమ్మిడిగూడ నుండి3.8 కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధి పనులను మాజీ ఉప ముఖ్య మంత్రి, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి, వైస్సార్ పార్టీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరిక్షిత్ రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కురుపాం మండలంలో పి.ఎం. జె.ఎస్.వై.ఇన్‌సెంటివ్ గ్రాంట్ ద్వారా 65 లక్షలతో మంజూరైన "మూలిగూడ రోడ్డు నుండి గుమ్మిడిగూడ వరకు 3.8 కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధి పనులు ప్రాంభించారు. మారుమూల గ్రామలన్నింటికి రహదారుల మొదట ప్రాధన్యత ఇస్తున్నామన్నారు. వైస్సార్ ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లి సుజాత,గుమ్మిడిగూడ సర్పంచ్ శెట్టి సురేష్, జిల్లా అధికారి ప్రతినిధి నాగేశ్వరరావు, ఎంపీటీసీ బంగారునాయుడు, మాజీ జడ్పీటీసీ అంధవరపు కోటేశ్వరరావు, కురుపాం వైస్ సర్పంచ్ షేక్ అదిల్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైజూస్ కంటెంటుతో కూడిన ట్యాబులు పంపిణీ



బొబ్బిలి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

రాష్ట్రంలో ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్‌విప్లవానికి నాంది పలికిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి దేనని ఎంపిపి శంబంగి లక్ష్మి అన్నారు. బుధవారం మండలంలో కోమటపల్లి గ్రామం లో ఉన్న ఉన్నత పాఠశాలలో 8వతరగతి విద్యార్దులకు బైజ్యూస్ కంటెంటుతో ఉన్న ట్యాబ్‌లు ప్రభుత్వం ఉచితంగా అందజేసిన వాటిని పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చదువు అనేది గొప్ప ఆస్తిఅని అన్నారు. మీరంతా చక్కగా చదవుకుని మీతల్లిదండ్రులకు ఉన్నత విద్యద్వారా మంచి ఉద్యోగం సంపాదించుకొనవచ్చు అన్నారు. దీనితో నీకుటుంభానికి నీతల్లింద్రులకు మంచిపేరు తతేవాలని ఆమె కోరారు. కార్యక్రంలో సర్పంచ్ వడ్డిలచ్చమ్మ,డిసిఎంఎస్‌డైరెక్టర్ గొట్టాపుసూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### పేద విద్యార్థులకు డిజిటల్ విద్యను

## అందిస్తున్న ఏకైక సీఎం జగనే : ఎమ్మెల్యే శంబంగి



బాడంగి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖధికారి కృష్ణ మూర్తి అధ్యక్షతన జడ్పీ పాఠశాల హెచ్ఎం త్రినాథరావు మరియు ఉపాధ్యా యులు ఆధ్వర్యంలో జరిగిన ఉచిత ట్యాబులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నప్ప నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి అంకురం చుట్టిన ఏకైక ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు.చదువులో సమానత్వం ఉండాలనే ఉద్దేశంతో, పిల్లల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు అని ఆయన కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బైజూస్ కంటెంట్ తో కూడిన అధునాతన టాబ్స్ ఉచితంగా అందిస్తున్న నేపథ్యంలో విద్యార్థుని విద్యార్థులకు ఆయన ఉచితంగా ట్యాబులు పంపిణీ చేశారు బైజూస్ లెర్నింగ్ యాప్ తో ఆంగ్ల, తెలుగు భాషల్లో, 8 తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్లు అందజేయడం జరుగుతుందని ఒక్కో ట్యాబ్ విలువ 16,500 రూపాయలు మరియు బైజూస్ కంటెంట్ విలువ 15,500 రూపాయలు కలిపి ఒక్కొక్క ట్యాబ్ విలువ 32000 రూపాయలుఅని ఆయన తెలిపారు.మరోవైపు రానున్న రోజుల్లో ఆరో తరగతి నుంచి 12 వ తరగతి వరకు డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేయబోతున్నారని విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు ఇంత చిత్తశుద్ధితో పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్ గారిని విద్యార్థులు తల్లిదండ్రులు నిండుమనసుతో ఆశీర్వదించాలని ఆయన కోరారు.అనంతరం మండలంలో గల విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో జడ్పీటీసీ పెద్దింటి రామారావు ఎంపీపీ బోగి గౌరీ,సర్పంచ్ కండి రమేష్, తాసిల్దార్ ఈవోపీ ఆర్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మణ, ఎంపీపీ ప్రతినిధి తెంటు మధు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచులు, గ్రామ పెద్దలు వైసీపీ నాయకులు,, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాటుసారా స్వాధీనం.. ముగ్గురిపై కేసు నమోదు



సాలూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

సాలూరు మండలం నక్కడవలస గ్రామ సమీపంలో నాటుసారా స్వాధీనం చేసుకున్నా మని పట్టణ స్పెషల్ ఇన్ఫోర్స్ మెంట్ బ్యూరో సిఐ ఈశ్వరరావు స్థానిక విలే కరులకు తెలిపారు. బుధవారం ఆయన తెలియజేసిన వివ రాలు ప్రకారం ఎస్.ఇ.బి. అధికారులు, సిబ్బంది, ఏపీ ఎస్పీ స్పెషల్ పార్టీ నాటుసారా తనిఖీలలో భాగం గా నక్కడ వలస గ్రామంలో రైడ్ నిర్వహించగా నాటు సారా ను గుర్తించారన్నారు. వెంటనే 130 లీటర్ల సారా ను స్వాధీనం చేసుకొని, ముగ్గురు వ్యక్తులపై కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు. ఈ దా డులలో ఎస్.ఇ.బి, ఎస్ ఐ నాగేశ్వరరావు, హెడ్ కాని స్టేబుల్ రాముడు, కానిస్టేబుల్స్ శ్రీను, అప్పన్న, ఇయామ్ ఇంకా ఏపీ ఎస్పీ స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం అమ్మకాలను నియంత్రించండి

### – వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బీజేపీ నేతలు



వంగర, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

రాష్ట్రంలో వున్న వైసీపీ ప్రభుత్వం మద్యం అమ్మకాలను నియంత్రించడంలో ఘోరంగా విఫలమైందని విజయనగరం జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఉత్తరావిల్లీ మోహనరావు అన్నారు. బుధవారం వంగరలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వమే మద్యం అమ్మకాలను ప్రోత్సహి స్తోందని. దీని వలన రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం తమ ఆదాయం కోసం ఇంతటి నీచానికి దిగుతుం దని. అలాగే ప్రభుత్వ ఉదాసీనత కారణంగా గ్రామాలలో మద్యం బెల్ట్ షాపులు పెరుగుతున్న, ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కొత్త సంవత్సరం, సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభుత్వం తమ ఆదాయం పెంచుకోవడానికి చూస్తోందని ప్రజల సంక్షేమానికి ఏ మాత్రం ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు.

## యువత ఎక్కువగా ఇష్టపడేది పల్సర్ బైకులనే!



### డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు

విజయనగరం, కార్పొరేషన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

యువకులు అత్యధికంగా ఇష్టపడేది పల్సర్ బైకులనేనని డిఎస్పీ ఆర్.శ్రీనివాస రావు అన్నారు. ఎక్కువ మంది అభిమా నించే ద్విచక్రవాహనాల బజాజ్ 2021 పల్సర్ 150 ఉత్పత్తి చేసి ప్రపంచ మార్కెట్‌లో అత్యధికంగా అమ్ముడవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆధునిక మార్పులకు అనుగుణంగా కొత్తగా మార్కెట్‌లోకి వచ్చిన పల్సర్ 150ని శ్రీకృష్ణాబజాజ్ ఆధ్వర్యంలో పల్సర్‌వాహనాల కొనుగోలును బుధవారం డిఎస్పీ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణాబజాజ్ అధినేత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంతోనే గిరిజన అభివృద్ధి

### – కుంటిసాకులతో పేదల పించన్ తొలగింపు – గిరి గూడెల్లో పసుపు రెపరెపలు



పాచిపెంట, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

తెలుగుదేశం ప్రభుత్వ అయామ్‌లోనే గిరిజన అభివృద్ధి జరిగిందని సాలూరు నియోజకవర్గ ఇన్చార్జి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. మండలంలో బుధవారం నంద్యాడా వలస అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సీఎం గా ఉన్న సమయంలో రాష్ట్రంలో గల గిరిజనులకు అత్యధిక ప్రాధాన్యత కల్పించిన అప్పటి ఏకైక సీఎం చంద్రబాబు నాయుడు అని ఆమె అన్నారు. గిరిజనులకు ట్రైకార్ రుణాలు, సబ్సిడీతో ఇన్నోవా కార్లు, రైతు రథాలు, గిరిజనుల అభివృద్ధి కొరకు కోళ్ల మరియు గొర్రెల పెంపకంనకు ప్రోత్సాహం, అర్హులైన ప్రతి గిరిజనులకు పెన్షన్ మరియు రేషన్ కార్డులు మంజూరు చేయడం, గిరి గోరు ముద్దలు, పిల్లలకు పౌష్టికాహారం కొరకు ఫుడ్ బాస్కెట్లు, వైటిసిలో గర్భిణీలకు వసతి గృహం, ప్రసవం అయిన గిరిజన మహిళలకు తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వంటి వాహనాలు సమకూర్చి వారి ఇంటి వద్దకే క్షేమంగా తీసుకువెళ్లి, ఖర్చులకు డబ్బులు ఇచ్చి, బేబీ కిట్స్ అందించి క్షేమంగా ఇంటికి చేర్చే వారు. తెలుగుదేశం హయాంలోగిరిజనుల కొరకు వారి సమస్యలు విన్నవించుకునేందుకు వచ్చిన వారికి ఐటిడిఏలో భోజనం పెట్టి, బస్ చార్జీలకు డబ్బులు ఇచ్చి, వారి సమస్యలను విని వాటిని పరిష్కరించేవారని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉండేవని చెప్పారు.. ఇప్పుడు ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మూడున్నర సంవత్సరాలలో గిరిజనులకు లబ్ధి చేకూర్చే పథకాలన్నీ కొనుమరుగయ్యాయని, ఉద్యోగాలు లేవు, ఉపాధి లేదు, గిరిజనులను ఈ ప్రభుత్వంలో చిన్నచూపు చూస్తుందని పాచిపెంట మండలం లిరాయగుడ్డివలస పంచాయతీ సరాయవలస, భీమందొరవలస, పనుకువలస.. తాడూరు పంచాయతీ శివలింగపురం, రెట్లపాడు, పూడి.. కేరంగి పంచాయతీ నందేడువలస, పనుకువలస, కోదువలస, గిరిజన గ్రామాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్ర మంలో భాగంగా ఆయా గ్రామాల్లో ఉన్న గిరిజనులు, మహిళలు, విద్యార్థులు పాల్గొని వారి సమస్య లను తెలిపారు.ముఖ్యంగా రోడ్లు, ఇళ్ళ స్థలాలు మంజూరు చేస్తామని చెప్పి ఈ ప్రభుత్వం మోసం చేసిందని ఆమె తెలిపారు. జగన్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందనీ ఆమె అన్నారు. ఓటు వేసి అనుభవిస్తున్నాం అని బాధపడుతున్న రైతులు, ప్రజలు పంటకు గిట్టుబాటు ధర రావడం లేదని రైతులు బాధపడుతున్నారు. విత్తనాలు, ఎరువులు ధరల ఖర్చులకే రాని ప్రభుత్వం పంట కొనుగోలు ఇస్తున్నట్టు ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారని, చిరిగిన బస్తాలు, తడిచిన ధాన్యం అని సాకులు చూపిస్తూ రైతులను ఇబ్బంది పెడుతున్నారనీ. కాబట్టి ప్రభుత్వం అన్ని విధాలా రైతులను ఆదుకోవాలని, ఆమె కోరారు.కళ్ళాల్లో ధాన్యాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నష్టాలను అంచనా వేయాలని, రైతులందరూ నష్టపోకుండా దాన్యం కొనుగోలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎం.వి.జి.ఆర్.ఫ్యాకల్టీ వి.ఆర్ శంకర్ చీలాకు

## డ్యూయల్ డాక్టోరల్ డిగ్రీ ప్రదానం



విజయనగరం (ప్రభాత వార్త) :

ఐ.ఐ.టి.ఖరగ్‌పూర్ (భారతదేశం), కర్టిన్ విశ్వవిద్యాలయం (ఆస్ట్రేలియా), ఎం.వి.జి. ఆర్.కళాశాల సివిల్ ఇంజినీరింగ్ ఫ్యాకల్టీ వి.ఆర్ శంకర్ చీలాకు 'సస్టైనబిలిటీ అసెస్ మెంట్ ఆఫ్ వేస్ట్ ట్రీట్‌మెంట్ సిస్టమ్స్ యాన్ ఇండియన్ కేస్ స్టడీ'పై చేసిన కృషికి సంయుక్త డాక్టరల్ డిగ్రీని ప్రదానం చేశాయి. విశాఖపట్నం స్మార్ట్ సిటీలో ఇంటిగ్రేటెడ్ వేస్ట్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్ వైపు పరివర్తనను వేగవంతం చేయడానికి వేస్ట్ ట్రీట్‌మెంట్ టెక్నాలజీల స్థిరత్వ పనితీరును అంచనా వేయడంపై పరిశోధన దృష్టి సారించారు. పరిశోధన యొక్క ముఖ్య ఫలితాలు విశాఖపట్నంలో వ్యర్థ వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి సైంటిఫిక్ వేస్ట్ క్యారెక్టరైజేషన్, పబ్లిక్‌ప్రైవేట్ పార్టనర్‌షిప్‌లు, నిర్ణయాధికారం కోసం సిస్టమ్స్ ఇంజినీరింగ్ అప్లికేషన్‌లు, ఇండికేటర్ ఆధారిత పనితీరు సూచిక అభివృద్ధి మార్గాలు అని సూచిస్తున్నాయి. స్వల్పకాలిక లక్ష్యాల (మూడేళ్ల) అభివృద్ధితో, మౌలిక సదుపాయాలు, సామర్థ్య నిర్మాణ గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జివిఎంసి) స్వచ్ఛ్ భారత్ మిషన్ 2.0 లక్ష్యాలను సాధించవచ్చు. విశాఖపట్నంలో సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ కోసం ప్రోత్సహించాల్సిన, అమలు చేయాల్సిన ముఖ్యమైన కార్యకలాపాలలో విభజన ఒకటి. ఇంట్లో మూలాధార విభజన చేయడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి సమయం పడుతుంది. ప్రస్తుతానికి, అవసరమైతే, సెంట్రల్ ఫెసిలిటీ వద్ద వేరుచేయాలి, వ్యర్థాలను శుద్ధి చేయాలి. నగరం కాపులుప్పాడలోని జీవీఎంసి యొక్క డంపింగ్ యార్డ్‌లో 15 ఎండబ్ల్యు (మెగావాట్) వ్యర్థాల నుండి శక్తికి శక్తినిచ్చే ప్లాంట్, 50టన్నుల బయోగ్యాస్ ప్లాంట్, 40టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ ప్లాంట్‌న, నగరం అంతటా మూడు 50టన్నుల కంపోస్ట్ ప్లాంట్‌లను నిర్వహిస్తోంది. డా. వి.ఆర్ శంకర్ చీలా, ప్రస్తుతం విజయనగరం ఎం.వి.జి.ఆర్.కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఎ), సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. అతని విద్యాసంబంధమైన పనితో పాటు, అతను స్వచ్ఛంద సేవ, సమాజ ప్రమేయం పట్ల మక్కువ కలిగి ఉన్నారు. పర్యావరణ స్థిరత్వం, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించారు.

## విద్యా ప్రగతికి విప్లవాత్మక మార్పులు




గజపతినగరం, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రగతికి విప్లవాత్మక మార్పులు చేపడుతుందని గజపతినగరం జడ్పిటిసి గార తౌడు అన్నారు. బుధవారం మండలంలోని గజపతి నగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల అలాగే మరుపల్లి , గంగ చోళ్ళపెంట, లోగిస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన ట్యాబ్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్య అభివృద్ధికి తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు విద్య అభివృద్ధికి ఈ విధంగా పాటుపడలేదన్నారు .ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తయారు చేయాలని దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నారన్నారు. పాఠశాల విద్యలో డిజిటలైజేషన్ విధానంతో సమూల మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగానే ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్ల పంపిణీ,బై జ్యూస్ కంటెంట్తో క్లాసులు నిర్వహణ ప్రబభుత్వం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెల్లాన త్రినాథ్, వైకాపా మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకట్రావు, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ విజయకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.గౌరీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జయప్రదంగా ఎస్ఎఫ్ఐ మెగా రక్తదాన శిబిరం



విజయనగరం (ప్రభాత వార్త) :

భారత విద్యార్థి ఫెడరేషన్ విజయనగరం జిల్లా 40వ వసంతోత్సవాల సందర్భంగా జిల్లా కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ 40వ వసం తోత్సవాల లోగో ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం కాంప్లెక్స్ పక్కన ఉన్న మెసానిక్ టెంపుల్ లో స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులు అర్పించి, మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.

## పప్పుల చీటీల పేరుతో మరో టోకరా!

### – తాజాగా కొండకరకాంలో లబోదిబోమంటున్న బాధితులు

విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

సంక్రాంతి కానుకలుగా పప్పులచీటీల పేరుతో నెల్లిమర్ల మండలంలో జరిగిన ఘరానామోసం గురించి ప్రజలు మరచిపోక ముందే తాజాగా కొండకరకాం గ్రామంలో ఇలాంటి మోసం వెలుగులోకి వచ్చింది. పప్పుచీటీల పేరుతో ప్రజలు నుంచి వసూలు చేసిన డబ్బుతో ఘరానా మోసగాడు పరారైనట్లు తెలిసింది. ఈ విషయాన్ని తెలుసుకున్న కొండకరాం బాధితులు లబోదిబోమంటు న్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు సంక్రాంతి పండగలో ఒకేసారి ఎక్కువ మొత్తంలో డబ్బులు వెచ్చించి నిత్యావసరాలను కొనుగోలు చేసుకోలేక ఇబ్బందులు పడుతున్న అవస్థలను ఆసరాగా తీసుకుని కొంతమంది వ్యక్తులు ఇలాంటి ఘరానా మోసాలకు పాల్పడుతున్నారు. అయితే ఇలాంటి సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చిన దాఖలాలు అరుదుగా ఉంటాయి. నెల్లిమర్ల సంఘటన బయటపడటంతో బాహ్య ప్రపంచానికి తెలిసింది. తాజాగా కొండకరకాంలో వెలుగులోకి వచ్చిన పప్పుల చీటీల మొత్తం సుమారు 60 లక్షల రూపాయల మేరకు ఉంటుందని అంచనా. కొండకరకాం, ద్వారపూడి, గుంకలాం తదితర గ్రామీణ ప్రాంతాల్లో అత్యధిక మంది పేదలు ఈ ఈచీటీలను కట్టినట్లు తెలిసింది. ఒక్కొక్క వ్యక్తి నుంచి నెలకు 300 రూపాయలు వసూలు చేసి డిసెంబర్ చివరి వారంలో 3,600 రూపాయల విలువైన బియ్యం, వంట నూనెలతో పాటు ఇతర నిత్యావసర సరుకులను అందిస్తామని చెప్పి ఈ డబ్బులను వసూలు చేయడం గ్రామీణ ప్రాంతాల్లో గత కొన్నేళ్ల నుంచి పరిపాటిగా జరుగుతోంది. నమ్మకంగా జరిగే ఈ వ్యవహారంలో మోసగాళ్లు టోకరా వేయడంతో అమాయక ప్రజలే బలవుతున్నారు. తాజాగా కొండకరకాంలో జరిగిన వ్యవ హారం విజయనగరం రూరల్ పోలీసులు దృష్టికి వచ్చినట్లు తెలిసింది.

## ట్యాబులు పంపిణీ చేసిన ఎంపీపీ హైమావతి



గంట్యాడ, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

విద్యార్థులకు ఆధునిక విద్య అందించాలని కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ట్యాబులు పంపిణీ నిర్వహించడం జరుగుతుందని ఎంపీపీ హైమావతి అన్నారు. మండలంలోని నరవ, వసాది, బోనంగి, గ్రామాల్లో గల పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కేవలం కార్పొరేట్ స్కూళ్లలో ఉండే ఆధునిక విద్యను పేద మధ్య తరగతికి విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆమె అన్నారు. దేశంలోనే దిగ్గజ సంస్థల్లో ఒకటైన బైజ్యూస్ సంస్థలతో ఒప్పందం ఏర్పరచుకొని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ట్యాబులు ఉచితంగా పంపిణీ చేసి ద్వారా విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాట వేస్తుందని జడ్పిటిసి వర్రీ నరసింహ మూర్తి అన్నారు. గతంలో ఏ ప్రభుత్వము వినూత్నమైన పనిని జగన్ ప్రభుత్వం చేస్తుందని ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ అన్నారు. అనంతరం విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లచ్చిరెడ్డి కృష్ణ, నరవ సర్పంచ్ భాస్కరరావు, విద్యాశాఖ అధికారిని విజయలక్ష్మి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాస్కులు ధరించండి.. అప్రమత్తంగా ఉండండి



విజయనగరం (ప్రభాత వార్త) :

కరోనా వైరస్ సోకకుండా ముందస్తుగా ప్రతి ఒకరు మాస్కులు ధరించడం ఎంతో మేలని జిల్లా సామాజిక, పరివర్తన సమాచార వ్యవస్థ (ఎస్‌బిసీసీ)జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ అన్నారు. చైనాలో నాలుగు రకాల వైరస్‌లు బిఎఫ్7, బిఎన్, బీక్యూ, ఎస్వీవీ వేరియంట్లతో ఆ దేశం విలవిల్లాడుతొందన్నారు. అందువల్ల మనం కూడా జాగ్రత్తలు పాటించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశాల మేరకు బుధవారం విజయనగరంలోని కంటోన్మంట్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కరోనా జాగ్రత్తలు, రక్తహీనత, పౌష్టికాహారం, బాల్య వివాహాల నిర్మూలన, జంక్ ఫుడ్ వల్ల కలిగే ప్రమాదాలు, ఉన్నత లక్ష్యాలు తదితర అంశాల గురించి వివరించారు. రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలంటే బాల్య వివాహాలు జీరోకు చేరుకోవాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 112 లేదా 1098 నంబరునకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు ఎం.కాంచన, జెఆర్సీ మూర్తి, ఎస్.శంకరరావు, ఎం.నిర్మలాదేవి, ఎం.విజయక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పింఛన్లు రద్దు చేయడమే సంక్షేమమా?



నెల్లిమర్ల, డిసెంబరు 28 ప్రభాతవార్త :

సామాజిక పింఛన్లు రద్దు చేయడం సంక్షేమ కార్యక్రమమా అని టిడిపి నగర పంచాయితీ కమిటి అద్యక్షురాలు బయిరెడ్డి లీలావతి ప్రశ్నించారు. పింఛను దారులకు నోటీసులు జారీ చేసిన నేపధ్యంలో లీలావతితో పాటు పలు వార్డు పార్టీ నాయకులు బుధవారం నగరపంచాయితీ కార్యాలయంలో కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్‌ను కలిసారు. నోటీసులు జారీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నవరత్నాలుతో సంక్షేమం అంటూ ప్రభుత్వం ప్రకటించిందని ఇదేనా నవరత్నాలు అంటే అని ప్రశ్నించారు. పింఛన్లును రద్దు చేస్తే సహించేది లేదని వారు స్పష్టం చేశారు. సామాజిక పింఛను లబ్దిదారులందరూ పేదలేనని, ఈ విషయాన్ని అధికారులు గమనించాలని లీలావతి సూచించారు. ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురి కాకతప్పదని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో లీలావతితో పాటు పార్టీ నాయకులు కాళ్ల రాజశేఖర్, రెడ్డి వేణు,కాళ్ల సత్యవతి,రాజగిరి వాసు,కలిశెట్టి కన్నంనాయుడు, పొడుగు కృష్ణవేణి,ఈపు మీనాక్షి, నడిపేన నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా మన్ననలు పొందడంలో ఆయనకు ఆయనే సాటి

### పుట్టినరోజు సందర్భంగా సేవాతత్పరలో మాజీ జెడ్పిటిసి పాల్గొన్న స్వామీ శ్రీనివాసానంద సరస్వతి





పాలకొండ, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

ప్రజామన్ననలు పొందడంలో ఆయనకు సాటిరెవరు. సాధారణంగా అన్ని శుభకార్యక్రమాలు చేసుకుంటూ ఆనంద పడ్డ కొందరికి ఈయనొక ఆదర్శంగా నిలుస్తారనడంలో అతిశయోక్తి లేదు. అందుకే కాబోలు పాలకొండ మండలంలో తనకంటూ ఒక గుర్తింపు సంపాదించుకుని రాజకీయాల్లో లేకపోయినా ఇప్పటికే తన కంటూ గుర్తింపు స్థానాన్ని పొందారు. ఈయన పేరే సామంతుల దామోదదరరావు. పాలకొండ మండలం పనుకువలస గ్రామానికి చెందిన టిడిపి లీడర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు, మాజీ ఎంపిపి సామంతుల దామోదరరావు తన 62వ పుట్టిన రోజు వేడుకలు తన గ్రామ సరిహద్దుల్లోనే అట్టహాసంగా నిర్వహించుకున్నారు. ఇటీవల ఆధ్యాత్మిక రంగంలో అడుగిడిన ఆయన తన పుట్టిన రోజున పలువురికి సేవ చేసి తన సేవాతత్పరతను మరోమారు నిరూపించుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం పనుకువలసలో జరిగిన పుట్టిన రోజు వేడుకల సందర్భంగా ఉత్తరాంధ్ర సాధుపరిషత్‌అధ్యక్షులు స్వామీ శ్రీనివాసానంద సరస్వతి ముఖ్య అతిధులుగా విచ్చేసి సామంతుల దామోదరరావు పుట్టిన రోజున తలపెట్టిన పలు కార్యక్రమాలను ప్రారంభించి ఆశీర్వదించారు. తెలుగుదేశం పార్టీ పాలకొండ మండలంలో కీలక వ్యక్తిగా పేరుగాంచిన సామంతుల దామోదరరావు దాదాపు 200 మంది నిరుపేదలకు అన్నదానం, వస్త్రదానం చేశారు. అలాగే గ్రామంలో వైద్యశిబిరాన్ని నిర్వహించి రోగులకు ఉచితంగా రక్తపరీక్షలతో పాటు మందులు పంపిణీ చేశారు. ముందుగా స్వామీ శ్రీనివాసానంద సరస్వతి చేతుల మీదుగా చీరలు, బట్టలు పంపిణీ గావించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వామీ శ్రీనివాసానంద సరస్వతి మాట్లాడుతూ భగవంతుని స్వరూపానికి నిదర్శనం సేవాతత్పరత అని పేర్కొన్నారు. నిరుపేదలకు అన్ని విధాలా ఆదుకున్న వ్యక్తులకు భగవంతుని దీవెనలు ఎల్లపుడు ఉంటాయని, నిత్య దైవారాధన, సామాజికి సేవ చేయడం ఎంతో శుభప్రదాయకమన్నారు. ఈ సందర్భంగా పుట్టిన రోజు జరుపుకున్న సామంతులను ఆయన అభినందించారు. తన పుట్టిన రోజు సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికి మాజీ జెడ్పిటిసి సభ్యులు సామంతుల ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కుటుంబీకులతో పాటు వైద్యసేవలందించిన డాక్టర్ సిహెచ్. చిరంజీవి, ఎం.సింగుపుం పిహెచ్‌సి సిబ్బంది, ఆధ్యాత్మిక వేత్తలు పేరుగాంచిన జగ్గయ్య మాస్టారు, కామేశ్వరరావు మాస్టారు, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ సామంతుల రామ్మూర్తి నాయుడు, విఆర్ఒ తాడేల బాలమురళి, తెలుగుదేశం పార్టీ నాయకులు పైల సత్తిబాబు, కిల్లారి రవికుమార్, సత్యసాయి ట్రస్టు సిబ్బందితో పాటు పలువురు అభిమానులు, దేశం పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### వన్డే ప్రపంచకప్ జట్టును నడిపించేది

# రోహిత్, పాండ్యలే

### సీనియర్ క్రికెటర్ దినేశ్ కార్తిక్



**న్యూఢిల్లీ:** శ్రీలంకతో టి20, వన్డే సిరీస్‌లతో టీమిండియా 2023వ సంవత్సరాన్ని ప్రారంభించనుంది. ఇప్పటికే భారత జట్టును బిసిసిఐ ప్రకటించిన విషయం తెలిసిందే. టి20లకు హార్దిక్ పాండ్యా నాయకత్వం వహిస్తాడు. రెగ్యులర్ సారథి రోహిత్ శర్మ గాయం కారణంగా పొట్టి సిరీస్‌కు అందుబాటులో ఉండటం లేదు. అయితే లంకతో వన్డే సిరీస్‌కు మాత్రం రోహిత్ వచ్చేస్తాడు. అసలే వచ్చే ఏడాది భారత్ వేదికగా వన్డే ప్రపంచకప్ 2023 టోర్నమెంట్ జరగనుంది. కెప్టెన్ రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా ప్రతి మ్యాచ్‌ను తేలిగ్గా తీసుకోకుండా ఆడనుంది. ఈ క్రమంలో వరల్డ్ కప్‌లో పోటీపడే భారత జట్టుకు రోహిత్ శర్మ డిప్యూటీగా హార్దిక్ ఉంటాడని సీనియర్ క్రికెటర్ దినేశ్ కార్తిక్ అభిప్రాయపడ్డాడు. ఇప్పటికే కెప్టెన్సీ సామర్థ్యం ఏంటో హార్దిక్ పాండ్య నిరూపించుకొన్నాడని, తప్పకుండా రోహిత్ తర్వాత అతడే సారథి అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని కార్తిక్ తెలిపాడు. ఈ ఏడాది చాలామంది ఆటగాళ్లు కెప్టెన్లుగా వ్యవహరించారు. అయితే అందరిలోకెల్లా పేస్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య తానేంటో నిరూపించుకొన్నాడు. ఐపిఎల్‌లో గుజరాత్‌ను విజేతగా నిలిపాడు. అందుకే రోహిత్ శర్మ తర్వాత వైట్‌బాల్ క్రికెట్‌కు నాయకుడిగా అయ్యే అవకాశాలు కెఎల్ రాహుల్ కంటే హార్దిక్ పాండ్యకే ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికే వైస్ కెప్టెన్సీ రేసులో కెఎల్‌తో పాండ్య పోటీ పడుతున్నాడు. ప్రపంచకప్ జట్టుకు తప్పకుండా రోహిత్‌కు డిప్యూటీగా పాండ్యనే ఉంటాడు. హార్దిక్ ప్రదర్శన కూడా అత్యుత్తమ స్థాయిలో ఉంది అని డికె వెల్లడించారు. రాహుల్ ద్రవిడ్ ప్రధాన కోచ్‌గా వచ్చిన తర్వాత భారత్ జట్టుకు చాలా మంది కెప్టెన్లుగా వ్యవహరించారు. రెగ్యులర్ సారథి రోహిత్ శర్మ విశ్రాంతి తీసుకోవడం లేదా ఒకేసారి రెండు సిరీస్‌లు ఉన్న సందర్భంలో ఇలా జరిగింది. ఆసియాకప్, టీ20 ప్రపంచకప్ నేపథ్యంలో రోహిత్ ఎక్కువగా టి20 సిరీస్‌లకు నాయకత్వం వహించాడు. శ్రీలంక వంటి జట్టుతో వన్డేలు ఆడినప్పుడు శిఖర్ ధావన్ సారథ్యం చేపట్టాడు. ఇలా ఒకే ఏడాది ధావన్, హార్దిక్, రిషభ్ పంత్, కెఎల్ రాహుల్ కెప్టెన్సీ బాధ్యతలను నిర్వర్తించారు. అయితే విభిన్నంగా ప్రయోగాలు చేయడం పెద్ద టోర్నీల్లో టీమిండియా విఫలం కావడానికి ప్రధాన కారణమైందని క్రీడా విశ్లేషకులు అంచనా వేశారు. దీంతో రాబోయే ఆసియా కప్, వన్డే ప్రపంచకప్ వరకు ఎలాంటి ప్రయోగాలు చేపట్టకూడదని అభిమానులు ఆశిస్తున్నారు.

## ఐపిఎల్‌లో రాణించినా ట్రోఫీ నెగ్గని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు

### జట్టు ముందున్న ప్రధాన సమస్య బౌలింగ్: ఆకాష్ చోప్రా

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో ఎంత బాగా రాణించినా ఇప్పటివరకు ట్రోఫీ నెగ్గని జట్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఒకటి. ఈ జట్టు ముందు ఇప్పుడు కూడా ఒక ప్రధాన సమస్య కనిపిస్తోంది. అదే బౌలింగ్. గత మూడు సీజన్లలలో వరుసగా ఐపిఎల్ నాకౌట్స్ చేరిన ఆర్సీబి ఒక్కసారి కూడా ట్రోఫీ నెగ్గలేదు. గతేడాది చాలా మంది ఆటగాళ్లు ఫామ్‌లో లేకున్నా క్వాలిఫైయర్ 2 చేరింది. కానీ ఆ మ్యాచ్‌లో రాజస్థాన్ చేతిలో ఓడింది. వచ్చే యేడాది ఆర్సీబీ ముందు ఉన్న ప్రధాన సమస్య బౌలింగ్ విభాగంలో లోపమేనని మాజీ దిగ్గజంఆకాష్ చోప్రా చెప్పాడు. ఆర్సీబి హోం గ్రౌండ్ అయిన చిన్నస్వామి స్టేడియం పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. ఇక్కడ రాణించే బౌలర్లు బెంగళూరు వద్ద లేరని చోప్రా అభిప్రాయపడ్డాడు. ఆర్సీబి దగ్గర ఆరో బౌలింగ్ ఆప్షన్ ఉండాలి. లేదంటే చిన్నస్వామి స్టేడియంఅ జట్టు బౌలింగ్ విభాగంపై దయ చూపించదు. అక్కడ చాలా కష్టపడాల్సి వస్తుంది. గతంలో దుబాయ్, యూఎఇ మైదానాల్లో ఆర్సీబికి ఇది పెద్ద సమస్య కాలేదు. కానీ చిన్నస్వామి స్టేడియంలో ఇది చాలా పెద్ద సమస్య అని స్పష్టం చేశాడు. అలాగే ఆసీస్ స్టార్ పేసర్ జోష్ హాజిల్‌వుడ్ ఈ సారి ఐపిఎల్ ఆరంభంలో కొన్ని మ్యాచ్‌లకు దూరం అవుతున్నాడు. ఈ విషయాన్ని గుర్తుచేసిన ఆకాష్ చోప్రా అతని స్థానాన్ని తాజాగా కొనుగోలు చేసిన రీస్ టాప్లేతో ఆర్సీబీ భర్తీ చేయడానికి ప్రయత్నించాలని చెప్పాడు. అంతేకానీ డేవిడ్ విల్లేతో హాజిల్‌వుడ్ స్థానాన్ని భర్తీ చేయడం, అదీ ముఖ్యంగా చిన్నస్వామి స్టేడియంలో సాధ్యం కాదని అభిప్రాయపడ్డాడు. పేసర్లతో పాటు షాబాజ్ అహ్మద్, వానిందు హసరంగ మీదనే ఆధారపడినా కూడా ఆర్సీబీకి కష్టాలు తప్పవన్నాడు. హర్షల్ పటేల్, మహ్మద్ సిరాజ్‌కు కూడా చిన్నస్వామి స్టేడియంలో అంత గొప్ప రికార్డు లేదు. లంక ప్రీమియర్‌లీగ్ చూస్తే హసరంగ కూడా భారీగా పరుగులు సమర్పించుకుంటాడని కనిపిస్తోంది. ఇక చిన్నస్వామి వంటి స్టేడియంలో షాబాజ్ తన కోటా ఓవర్లు వేస్తాడా? అనేది అనుమానమే. అప్పుడు ఈ సమస్యను తీర్చడం కోసం మహిపాల్ లోమ్రోర్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే గ్లెన్ మాక్స్‌వెల్ చేత కూడా బౌలింగ్ చేయించాలి. అయితే చిన్నస్వామి స్టేడియంలో బౌలర్లు ఎక్కువ లెంగ్త్ డెలివరీలు వేసే అవకాశం ఉండదు. ఎందుకంటే అది పూర్తిగా బ్యాటింగ్ పిచ్ అని చప్రా వివరించాడు.

ఆట




# సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌కు కెప్టెన్సీ

### ఐసిసి రూల్స్ తెలియక మరోసారి నవ్వుల పాలైన పాక్ ఆటగాళ్లు!

**కరాచీ:** ఐసిసి రూల్స్ తెలియక పాకిస్థాన్ ఆటగాళ్లు మరోసారి నవ్వుల పాలయ్యారు. సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌తో కెప్టెన్సీ చేయించబోయి పరువు తీసుకున్నారు. న్యూజిలాండ్‌లో జరుగుతున్న తొలి టెస్ట్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ మ్యాచ్ మూడో రోజు ఆటలో పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ అనారోగ్యం కారణంగా మైదానంలోకి రాలేదు. ఈ టెస్టుకు పాక్ వైస్ కెప్టెన్‌ను ప్రకటించకపోవడంతో జట్టును ఎవరు నడిపించాలనే విషయంలో సందిగ్ధత నెలకొంది. బాబర్ స్థానంలో జట్టులోకి వచ్చిన సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ మహ్మద్ రిజ్వాన్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. కానీ ఎంసిసి రూల్ 24.1.2 ప్రకారం సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ మైదానంలో అధికారిక కెప్టెన్‌గా వ్యవహరించలేదు. దీంతో పాకిస్థాన్ తాత్కాలికంగా కెప్టెన్సీ బాధ్యతలను సర్ఫరాజ్ ఖాన్‌కు అప్పగించింది. నౌమన్ అలీ బౌలింగ్‌లో డెవాన్ కాన్వే ఎల్బీ కోసం అప్పీల్ చేయగా అంపైర్ తిరస్కరించాడు. దీంతో డిఆర్ఎస్ కోసం రిజ్వాన్‌తో మాట్లాడకుండానే సర్ఫరాజ్ థర్డ్ అంపైర్‌కు అప్పీల్ చేశాడు. బాబర్ గైర్హాజరీలో జట్టును సర్ఫరాజ్ ముందుకు నడిపాడని రిజ్వాన్‌కు పగ్గాలు అప్పగించలేదని ఈ విధంగా పాక్ మేనేజ్‌మెంట్ క్లారిటీ ఇచ్చింది. టీ20 ప్రపంచకప్‌లోనూ ఇలానే రూల్స్ తెలియక పాక్ ఆటగాళ్ల మూల్యం చెల్లించుకున్నారు. భారత్‌తో జరిగిన మ్యాచ్ ఆఖరి ఓవర్లో అంపైర్ నోబాల్ నిర్ణయాన్ని తప్పుబట్టడం తర్వాత డెడ్ బాల్ ఇవ్వాలని కోరడం దాని కోసం నానా యాగీ చేయడం అందరిని విస్మయానికి గురి చేసింది. నోబాల్ అనంతరం కోహ్లీ క్లీన్ బౌల్డ్ అవ్వగా భారత ఆటగాళ్ల పరుగు తీయగా పాక్ ఆటగాళ్ల వ్యతిరేకించారు. చివరకు తప్పు తెలుసుకుని సైలెంట్ అయిపోయారు. కరాచీ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో బాబర్ ఆజమ్, అఘా సల్మాన్ శతకాలు చేయడంతో పాకిస్తాన్ 438 పరుగులు చేసింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్ ధీటుగా బదులిస్తోంది. టామ్ లాథమ్ సెంచరీతో చెలరేగగా డేవాన్ కాన్వే తృటిలో శతకం చేజార్చుకున్నాడు. క్రీజులో కేన్ విలియమ్సన్‌తో పాటు టామ్ బ్లండెల్ ఉన్నాడు. టీ బ్రేక్ సమయానికి 101 ఓవర్లలో 4 వికెట్లకు న్యూజిలాండ్ 356 పరుగులు చేసింది. కివీస్ ఇంకా 82 పరుగుల వెనుకంజలో ఉంది.

## ధోనీ కూతురు జీవాకు లియోనల్ మెస్సీ స్పెషల్ గిఫ్ట్!





**న్యూఢిల్లీ:** ఫుట్‌బాల్ దిగ్గజం, ఫిఫా ప్రపంచకప్ విజేత, ఆల్‌టైమ్ గ్రేట్ లియోనెల్ మెస్సీ టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ కూతురు జీవాకు ప్రత్యేక బహుమతి అందచేశాడు. ఖతర్ వేదికగా జరిగిన ఫిఫా ప్రపంచకప్‌ను గెలిచి కెరీర్‌ను సార్థకం చేసుకున్న మెస్సీ ప్రస్తుతం ఆ సంతోషంలో మునిగి తేలుతున్నాడు. ఈ సంతోషంలో మెస్సీ తన అభిమానులు, ఫాలోవర్లను మాత్రం మరచిపోలేదు. ఇక భారత్‌లోనూ అతనికి పెద్ద సంఖ్యలో ఫ్యాన్స్ ఉన్న విషయం తెలిసిందే. ధోనీ, కోహ్లీ లాంటి క్రికెటర్లు కూడా అతన్ని ఫాలో అవుతుంటారు. ఈ నేపథ్యంలో ధోనీ కూతురు జీవాకు మెస్సి తాను సంతకం చేసిన అర్జెంటీనా జెర్సీని పంపి తన ప్రేమను చాటుకున్నాడు. ఆ జెర్సీని ఇన్‌స్టాలో పోస్టుచేసిన జీవా ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యింది. ఆ జెర్సీపై జీవా కోసం' అని రాసి దాని కింద మెస్సీ సంతకం చేశాడు. గతంలో కూడా మెస్సీ బిసిసిఐ సెక్రటరీ జైషాకు ఇలాంటి జెర్సీనే పంపిన విషయాన్ని స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారుతున్నాయి. ధోనికి క్రికెట్‌తో పాటు ఫుట్‌బాల్ అంటే కూడా చాలా ఇష్టం. క్రికెట్ ప్రారంభించ డానికంటే ముందు ధోనీ ఫుట్‌బాల్ ఆడేవాడని గతంలో స్వయంగా అతడే పలు ఇంటర్వ్యూలలో తెలిపాడు. తండ్రి వలె జీవాకు కూడా ఫుట్‌బాల్ అంటే ఇష్టమేనట. ఇక ఫిఫా ప్రపంచకప్ విషయానికొస్తే ఫైనల్లో మెస్సీ సారథ్యంలోని అర్జెంటీనా 4,2 తేడాతో ఫ్రాన్స్‌ను షూటౌట్‌లో చిత్తు చేసింది. నిర్ణీత సమయం, ఎక్స్‌ట్రా టైమ్‌లో ఇరు జట్లు 3,3తో గోల్స్ సమం చేయడంతో మ్యాచ్ ఫలితాన్ని షూటౌట్ ద్వారా తేల్చారు. షూటౌట్‌లో అర్జెంటీనా నాలుగు గోల్స్ చేయగా ఫ్రాన్స్ రెండు గోల్స్ మాత్రమే చేసింది. దీంతో మెస్సీ అండ్ కో. విశ్వ విజేతగా నిలిచింది. కెరీర్‌లో లోటుగా ఉన్న ప్రపంచకప్ మెస్సీ ఖాతాలో చేరింది.

## వాణిజ్యం

# బ్యాంకుల్లో తగ్గిన మొండి బకాయిలు

**ముంబై, డిసెంబరు 28:** భారత్ బ్యాంకుల స్థూల మొండిబకాయిలు సెప్టెంబర్ 2022 నాటికి 5శాతానికి తగ్గాయని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నివేదిక ఒకటి తెలిపింది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో గరిష్టస్థాయికి చేరిన స్థూల మొండి బకాయిలు అటు తర్వాత క్రమంగా దిగి వచ్చాయి. 2022 మార్చిలో ఇది 5.8 శాతానికి తగ్గింది. చెల్లింపుల్లో వైఫల్యాలు తగ్గడం, రికవరీలు మెరుగు పడడం, బకాయిల మాఫీ వంటి అంశాలు స్థూల మొండి బకాయిలు తగ్గడానికి కారణం. ప్రస్తుతం బ్యాంకింగ్ ఒడుదుడుకులను తట్టుకొని నిలబడుతోంది. రుణ నాణ్యత పెరిగింది. మూలధన నిల్వలు పటిష్టంగా ఉన్నాయి. అయితే వడ్డీరేట్ల పెరుగుల, ఆర్థిక మందగమనం వంటి అంశాలు బ్యాంకింగ్ రంగంపై కొంత ప్రతికూల ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది. రుణ వృద్ధిరేటు మరెంతో మెరుగుపడాల్సి ఉంది. రుణ పునర్వ్యవస్థీకరణ మొత్తంగా 1.1శాతం పెరిగితే, బడా రుణ గ్రహీతలకు సంబంధించి ఇది 0.5శాతంగా ఉంది. వ్యక్తిగత రుణాలు, చిన్న వ్యాపారాలకు సహాయం చేయడానికి సంబంధించి ప్రవేశపెట్టిన రుణ పునర్వ్యవస్థీకరణ స్కీమ్‌ల వల్ల తగిన ప్రయోజనాలు ఒనగూరుతున్నాయి. దేశీయంగా బ్యాంకుల స్థూల 2020-21లో ప్రైవేట్ బ్యాంకుల జీఎన్‌పిఎలు 0.2శాతం ఉంటే, 2021-22లో 0.5శాతానికి చేరాయి.





బ్యాంకింగ్‌లో 2021-22 నుంచి యూ టర్న్ తీసుకుంది. 2015-16 నుంచి 2019-20 వరకూ వరుసగా ఐదు సంవత్సరాలలో బ్యాంకింగ్ మొత్తంగా నష్టాలను నమోదు చేసుకుంది. 2017-18లో అత్యధికంగా రూ.85,370 కోట్ల నష్టం చోటు చేసుకుంది. తర్వాత స్థానాల్లోకి వెళితే, 2018-19లో రూ.66,636 కోట్లు, 2019-20లో రూ.25,941 కోట్లు, 2015-16లో రూ.17,993 కోట్లు, 2016-17లో రూ.11,389 కోట్లు బ్యాంకింగ్ నష్టాల బాట నడిచింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల మొత్తం లాభం రూ.66,539కోట్లు. 2020-21 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రూ.31,816 కోట్లు ఈ పరిమాణం రెట్టింపునకుపైగా పెరిగింది. 2022-23 మొదటి ఆరు నెలల్లో బ్యాంకింగ్ బ్యాలెన్స్ షీట్‌లో మంచి పురోగతి నెలకొంది. ప్రభుత్వ రంగ బ్యాంకుల మొండి బకాయిల కట్టడికి తీసుకున్న చర్యల నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో 12 ప్రభుత్వ రంగ బ్యాంకుల నికర లాభంతో పోలిస్తే ఇది 50శాతం పెరిగి రూ.25,685 కోట్లుగా నమోదయింది. తొలి త్రైమాసికంలో మొత్తం 12ప్రభుత్వరంగ బ్యాంకుల బ్యాంకింగ్ రంగం లాభాలు గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 9.2 శాతం పెరిగాయి.

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం తీవ్ర ఒడుదుడుకుల్లో కొనసాగి, చివరికి ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు కాసేపటికే కోలుకున్నాయి. కానీ వెంటనే కొనుగోళ్ల ఒత్తిడితో మళ్లీ పతనదిశలో కొనసాగాయి. ఇలా రోజంతా లాభనష్టాల మధ్య సూచీలు ఊగిసలాడాయి. గత రెండు రోజుల లాభాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాలను స్వీకరించారు. చివరికి సెన్సెక్స్ 17.15 పాయింట్ల నష్టంతో 60,910.28 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 9.80 పాయింట్లు నష్టపోయి 18,122.50 పాయింట్ల వద్ద నిలిచింది. టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మారుతి సుజుకి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్ మహీంద్రా, ఏసియన్ పెయింట్స్, విప్రో, ఐటిసి, నెస్లే ఇండియా, ఎన్‌టిపిసి, హెడిఎఫ్‌సి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. భారతీఎయిర్‌టెల్, యాక్సిస్‌బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటాస్టీల్, టాటామోటార్స్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.82 వద్ద నిలిచింది. శీలా ఫోమ్ తమ ప్రత్యర్థి సంస్థ కర్లాన్‌ను రూ.2వేల కోట్లకు కొనుగోలు చేయనుంది. దీంతో కంపెనీ షేరు బుధవారం 1.51శాతం పెరిగి 1,294 రూపాయల వద్ద నిలిచింది. బెస్ట్ స్మార్ట్ మీటరింగ్ పేరిట అదానీ ట్రాన్స్‌మిషన్ అనుబంధ సంస్థలను ప్రారంభించింది.

## టెలికం యూజర్లపై సైబర్ నేరగాళ్ల పంజా

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** ఇటీవలి కాలంలో వొడాఫోన్ ఐడియా యూజర్లకు 5జి సేవల పేరుతో మోసపూరిత ఎస్ఎంఎస్‌లు వస్తున్నాయి. ఇవి కంపెనీల నుంచి వచ్చాయనుకుంటే మోసపోవడానికి ఆస్కారం ఉంది. ఇప్పటి వరకు మన దేశంలో రిలయన్స్ జియో, భారతీఎయిర్‌టెల్ కంపెనీలే 5జి సేవలను అందిస్తున్నాయి. వొడాఫోన్ ఐడియా, బిఎస్ఎన్ఎల్ నుంచి ఈసేవలు ఇంకా మొదలు కాలేదు. జియో, ఎయిర్‌టెల్ కూడా కొన్ని పట్టణాల్లోనే 5జి సేవలను ఆఫర్ చేస్తున్నాయి. ఆయా పట్టణాల్లోని యూజర్లకు 5జి సేవలు అందుబాటులోకి వచ్చాయంటూ జియో, ఎయిర్‌టెల్ సంక్షిప్త సందేశాలు పంపిస్తున్నాయి. అచ్చం ఇదే మాదిరి ఎస్ఎంఎస్‌లు వొడాఫోన్ ఐడియా యూజర్లకు కూడా వస్తున్నాయి.



వాట్సాప్‌కు కూడా ఈ సందేశాలు వస్తున్నాయి. ఈ లింక్ పంపించి, దానిపై క్లిక్ చేయడం ద్వారా 5జి సేవలను పొందవచ్చనే సమాచారం ఉంటోంది. ఆ లింక్‌పై క్లిక్ చేస్తే ఫోన్‌లోకి మాల్వేర్‌ను జొప్పించి సున్నితమైన సమాచారాన్ని నేరగాళ్లు తస్కరిస్తారు. బ్యాంకు ఖాతా తదితర వివరాలు వారి చేతికి వెళ్లాయంటే ఉన్నదంతా వేగంగా ఊడ్చేసే ప్రమాదం లేకపోలేదు. ఆశ్చర్యకర విషయం ఏమిటంటే, ఎయిర్‌టెల్, జియో యూజర్లకు కూడా ఇలాంటి సందేశాలను పంపిస్తున్నారు. ఇప్పటి వరకు 5జి సేవలు ఇంకా చేరని పట్టణాల్లోని వారిని సందేశాలతో మోసగించేందుకు సైబర్ నేరస్థులు ప్రయత్నిస్తున్నారు. కనుక వొడాఫోన్ ఐడియా యూజర్లుకానీ, మరే ఇతర నెట్‌వర్క్ యూజర్లు అయినా సరే ఫోన్‌కు వచ్చే సందేశాలకు స్పందించకుండా ఉండడమే మేలు. అది అధికారికంగా కంపెనీ పంపించినసందేశమే అయినా పట్టించుకోవచ్చు. ఫక్షన్ సెట్టింగ్స్‌లోని నెట్‌వర్క్ ఆప్షన్‌లో ప్రిఫర్డ్ నెట్ వర్క్ టైప్ వద్ద 3జి, 4జి, 5జి ఆప్షన్లు కనిపిస్తాయి. 5జి సెలక్ట్ చేసుకుంటే కంపెనీ సేవలు అందుబాటులో ఉన్నదీ, లేనిదీ తెలుస్తుంది.

## స్టార్టప్స్‌లో విదేశీ పెట్టుబడులు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** ఔత్సాహిక వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు, స్టార్టప్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు తీసుకుంటున్న చర్యలతో దేశీయ అంకుర సంస్థల్లోకి కొత్త యేడాదిలో భారీగా విదేశీ పెట్టుబడులు రాగలవని ప్రభుత్వం అంచనా వేస్తోంది. పరిశ్రమలు, అంతర్గత వాణిజ్యం ప్రోత్సాహ విభాగం కార్యదర్శి అనురాగ్ జైన్ ఈ విషయం తెలిపారు. ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా ఉందని, మన అంకుర సంస్థల పని తీరును బట్టి చూస్తే త్వరలోనే అంతర్జాతీయగా అగ్రస్థానానికి చేరుకోగలమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గుర్తింపు పొందిన స్టార్టప్స్ సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. స్టార్టప్స్ ఫండ్ ఆఫ్‌ఫండ్స్, స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ పథకాలను మంచి ఆదరణ ఉంటోంది అని జైన్ పేర్కొన్నారు. ప్రభుత్వం సరళతరమైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విధానాన్ని పాటిస్తుండడం కూడా అంకుర సంస్థల్లోకి మరిన్ని పెట్టుబడులు రావడానికి దోహదపడనుందని ఆయన చెప్పారు. మరోవైపు ఉత్పాదకత ఆధారిత ప్రోత్సాహక పథకాన్ని వినియోగించుకునేందుకు అంతర్జాతీయ సంస్థలు కూడా ఆసక్తిగా ఉన్నాయని జైన్ తెలిపారు. పలు గ్లోబల్ సంస్థలు తమ తయారీ కార్యకలాపాలను భారత్‌కు మార్చుకునే యోచనలో ఉన్నాయని ఆయన వివరించారు. 14 రంగాల్లో పిఎల్ఐ స్కీములతో రూ.2.74 లక్షల కోట్ల పెట్టుబడులు రాగలవని అంచనా వేస్తున్నట్లు జైన్ చెప్పారు. ఎలక్ట్రానిక్స్ తయారీ, ఫార్మా, టెలికం, ఫుడ్ ప్రాసెసింగ్ మొదలైన రంగాలు పెట్టుబడులు, ఉత్పత్తి, విక్రయాలు, ఉద్యోగాల కల్పనలో కీలకంగా ఉంటున్నాయని ఆయన తెలిపారు. దేశీయంగా నవకల్పనలు, అంకుర సంస్థలు, స్టార్టప్ వ్యవస్థలోకి ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కేంద్రం 2016 జనవరి 16న స్టార్టప్ ఇండియా ప్రణాళికను ఆవిష్కరించింది. గణాంకాల ప్రకారం నవంబరు 30 వరకూ దీని కింద 84వేలకుపైగా అంకుర సంస్థలు గుర్తింపు పొందాయి. ఇక స్టార్టప్‌లకు వివిధ దశల్లో అవసరమైన ఆర్థిక తోడ్పాటును అందించేందుకు కేంద్రం ఎఫ్ఎఫ్ఎస్, స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీమ్, రుణ హామీ పథకం మొదలైనవి అమలు చేస్తోంది. ఎఫ్ఎఫ్ఎస్ కింద 93 ప్రత్యామ్నాయ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ 773 స్టార్టప్స్‌లోకి పెట్టుబడులు పెడుతున్నాయి.





## బ్యాంకు లాకర్ నిబంధనల్లో మార్పులు

**ముంబై, డిసెంబరు 28:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం కొత్త యేడాది నుంచి లాకర్ల నిబంధనలను బ్యాంకులు మార్చేస్తున్నాయి. ఇప్పటికే లాకర్ సదుపాయం ఉపయోగించుకుంటున్న ఖాతాదారులకు బ్యాంకులు సందేశాలు పంపుతున్నాయి. లాకర్ ఒప్పందాన్ని మార్చుకోవాలని అందులో సూచిస్తున్నాయి. వాస్తవానికి ఈ యేడాది ప్రారంభంలోనే లాకర్ నిబంధనల్లో ఆర్‌బిఐ పలు మార్పులు సూచించింది. వాటి ప్రకారం నిబంధనల్లో మార్పులు చేసి, వచ్చే యేడాది ఫస్ట్ నుంచి అమల్లోకి తీసుకురావాలని బ్యాంకులు నిర్ణయించాయి. లాకర్ ఒప్పందంలో బ్యాంకులు ఎలాంటి అనైతిక షరతులు చేర్చడానికి వీల్లేదు. అదే సమయంలో బ్యాంకుల ప్రయోజనాలు దెబ్బ తీసేంత ఉదారత్వమూ పనికిరాదు. స్టాంప్ పేపర్‌పై లాకర్ ఒప్పందం జరగాలి. ఇందులో లాకర్ నియమ నిబంధనలు పొందుపరిచి, నకలు కాపీని వినియోగదారుడికి అందించాలి. ఒప్పందం తప్పకుండా సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగానే ఉండాలి. దొంగతనం, అగ్నిప్రమాదం, బ్యాంకు బిల్డింగ్ కూలిపోవడం, తదితర ప్రమాదాలు జరిగినప్పుడు లాకర్‌కు వసూలు చేసిన ఫీజుకు వంద రెట్లు ఎక్కువ మొత్తాన్ని వినియోగదారుడికి చెల్లించాలి. లాకర్‌రూమ్‌లో కచ్చితంగా సిసిటివి కెమెరాలను అమర్చాలి. వాటి డాటాను 180 రోజుల పాటు జాగ్రత్త చేయాలి. లాకర్ తెరిచిన ప్రతిసారీ వినియోగదారుడికి ఎస్ఎంఎస్, ఇ-మెయిల్ పంపాలి. మోసాలను అరికట్టేందుకు ఇది ఉపయోగపడుతుంది. కొత్తగా లాకర్ తీసుకునే వినియోగదారుడికి నుంచి మూడేళ్ల అద్దె, ఇతర ఖర్చులకు సమానమైన మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని బ్యాంకులు కోరవచ్చు. అయితే ఇది తప్పనిసరి కాదు. ఇప్పటికే లాకర్ సదుపాయం ఉపయోగిస్తున్న వినియోగదారుడి నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్ తీసుకోవాల్సిన అవసరం లేదు. లాకర్ తీసుకున్న వినియోగదారుడు మరణించిన సందర్భంలో మరణ ధ్రువీకరణ పత్రం తీసుకుని, నామినీకి లాకర్‌లోని వస్తువులను అప్పగించవచ్చు.





## ప్రభుత్వ రుణ భారం రూ.147 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** కేంద్ర ప్రభుత్వ మొత్తం రుణం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ త్రైమాసికం చివరి నాటికి రూ.147.19 లక్షల కోట్లకు పెరిగిందని ఆర్థిక శాఖ తాజా గణాంకాలు వెల్లడించాయి. జూన్ త్రైమాసికం ముగిసేనాటికి ఈ పరిమాణం 145.72 లక్షల కోట్లు. అంటే మొదటి త్రైమాసికం నుంచి రెండవ త్రైమాసికానికి ప్రభుత్వ రుణభారం ఒకశాతం పెరిగింది. మొత్తం రుణ భారంలో సెప్టెంబర్ ముగిసే నాటికి పబ్లిక్ డెట్ వాటా 89.1 శాతం. జూన్ 30 నాటికి ఈ విలువ 88.3 శాతం. దీని పరిధిలోకి వచ్చే డేటెడ్ సెక్యూరిటీల్లో 29.6శాతం మేర ఐదు సంవత్సరాల కన్నా తక్కువ కాల పరిమితిలో మెచ్యూర్ అవడానికి సంబంధించినది. డేటెడ్ సెక్యూరిటీల ద్వారా ప్రభుత్వం రెండవ త్రైమాసికంలో సమీకరించాల్సిన నోటిఫై మొత్తం రూ.4,22,000 కోట్లు కాగా, సమీకరించింది రూ.4,06,000 కోట్లు. రీపేమెంట్లు రూ.92,371.15 కోట్లు. కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీల్లో కమర్షియల్ బ్యాంకుల వెయిటేజ్ సెప్టెంబర్ 38.3 శాతం ఉంటే, జూన్ త్రైమాసికానికి ఈ రేటు 38.04 శాతంగా ఉంది. గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో బ్యాంకుల్లో ప్రభుత్వం చేసిన మొత్తం రీకేపిటలైజేషన్ పరిమాణం మొత్తం రూ.2,90,600 కోట్లు. ప్రైవేట్ రంగ బ్యాంకుగా వర్గీకరణ జరిగిన ఐడిబిఐ బ్యాంకుకు రీకేపిట లైజేషన్ విలువ రూ.4,557 కోట్లు. 2021 సెప్టెంబరు 24 నాటికి భారత్ విదేశీ మారకద్రవ్య నిల్వల పరిమాణం 638.64 బిలియన్ డాలర్లు అయితే, 2022 సెప్టెంబర్ 30 నాటికి ఈ విలువ 532.66 బిలియన్ డాలర్లకు తగ్గాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.